

# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 11 ఆగస్టు 2021 సంపుటి : 03 సంచిక :08 పేజీలు : 4 వెల : రూ 3-00

# లోక్‌సభలో ఓబీసీ బిల్లు..
# మద్దతు పలికిన ప్రతిపక్షాలు



దిల్లీ:రాష్ట్రాల స్థాయిలో వెనుకబడిన తరగతులను గుర్తించే అధికారాన్ని కట్టబెడుతూ తీసుకువచ్చిన బిల్లుపై మంగళవారం లోక్‌సభలో చర్చ జరుగుతోంది. కాగా, ఈ 127వ రాజ్యాంగ సవరణ బిల్లు విషయంలో విపక్షాలు ప్రభుత్వానికి అంతకుముందే మద్దతు ప్రకటించాయి. అందుకు తగ్గట్టే బిల్లుపై చర్చ జరుగుతోన్న సమయంలో ఎలాంటి ఆందోళన చేయకుండా చర్చలో పాల్గొన్నాయి. అలాగే తాము ఓబీసీ బిల్లుకు మద్దతు ఇస్తున్నామని కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధురీ వెల్లడించారు. దిల్లీ: రాష్ట్రాల స్థాయిలో వెనుకబడిన తరగతులను గుర్తించే అధికారాన్ని కట్టబెడుతూ తీసుకువచ్చిన బిల్లుపై మంగళవారం లోక్‌సభలో చర్చ జరుగుతోంది. కాగా, ఈ 127వ రాజ్యాంగ సవరణ బిల్లు విషయంలో విపక్షాలు ప్రభుత్వానికి అంతకుముందే మద్దతు ప్రకటించాయి. అందుకు తగ్గట్టే బిల్లుపై చర్చ జరుగుతోన్న సమయంలో ఎలాంటి ఆందోళన చేయకుండా చర్చలో పాల్గొన్నాయి. అలాగే తాము ఓబీసీ బిల్లుకు మద్దతు ఇస్తున్నామని కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధురీ వెల్లడించారు. మధ్యాహ్నం 2 వరకు వాయిదా పడిన రాజ్యసభ.. మధ్యాహ్నం 2 వరకు వాయిదా పడిన రాజ్యసభ..మధ్యాహ్నం 2 వరకు వాయిదా పడిన రాజ్యసభ.. పెగాసస్ హ్యాకింగ్, రైతు చట్టాలు వంటి అంశాలపై చర్చ జరపాలని విపక్షాలు పట్టుబట్టడంతో ఉభయ సభలు మొదట మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. ఆ తర్వాత లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. విపక్షాల ఆందోళనలతో తాజాగా రాజ్యసభను మరోసారి మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేయాల్సి వచ్చింది.పెగాసస్ హ్యాకింగ్, రైతు చట్టాలు వంటి అంశాలపై చర్చ జరపాలని విపక్షాలు పట్టుబట్టడంతో ఉభయ సభలు మొదట మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. ఆ తర్వాత లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. విపక్షాల ఆందోళనలతో తాజాగా రాజ్యసభను మరోసారి మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేయాల్సి వచ్చింది. గైర్హాజరైన సభ్యులపై మోదీ అసహనం..గైర్హాజరైన సభ్యులపై మోదీ అసహనం.. గైర్హాజరైన సభ్యులపై మోదీ అసహనం.. పార్లమెంట్‌లో పలు బిల్లులు ఆమోదించే సమయంలో పలువురు భాజపా ఎంపీలు గైర్హాజరు కావడంపై ప్రధాని మోదీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆయన వారి పేర్లను అడిగి తెలుసుకున్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.సోమవారం రాజ్యసభ సమావేశాలకు భాజపా ఎంపీలు కొందరు హాజరు కాలేదు. దీని గురించి ఈ రోజు జరిగిన పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని ప్రశ్నించారు. వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా..రాజ్యసభలో పలు కీలక బిల్లుల్ని ఆమోదించనున్న నేపథ్యంలో పార్టీ సభ్యులంతా మంగళ, బుధవారాల్లో తప్పక హాజరు కావాలని నిన్న భాజపా ఆదేశాలు ఇచ్చింది. పార్లమెంట్‌లో పలు బిల్లులు ఆమోదించే సమయంలో పలువురు భాజపా ఎంపీలు గైర్హాజరు కావడంపై ప్రధాని మోదీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆయన వారి పేర్లను అడిగి తెలుసుకున్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. సోమవారం రాజ్యసభ సమావేశాలకు భాజపా ఎంపీలు కొందరు హాజరు కాలేదు.దీని గురించి ఈ రోజు జరిగిన పార్లమెంటరీ సమావేశంలో ప్రధాని ప్రశ్నించారు. వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా.. రాజ్యసభలో పలు కీలక బిల్లుల్ని ఆమోదించనున్న నేపథ్యంలో పార్టీ సభ్యులంతా మంగళ, బుధవారాల్లో తప్పక హాజరు కావాలని నిన్న భాజపా ఆదేశాలు ఇచ్చింది.

# ప్రతి చేనేత కుటుంబానికి అండగా ఉంటాం: సీఎం జగన్




### వైఎస్సార్ నేతన్న నేస్తం లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసిన సీఎం జగన్



అమరావతి: కరోనా కష్టకాలంలోనూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వరుసగా మూడో ఏడాది 'వైఎస్సార్ నేతన్న నేస్తం' అమలు చేసింది. 'వైఎస్సార్ నేతన్న నేస్తం' కింద అర్హులైన 80,032 మంది నేతన్నలకు రూ. 192.08 కోట్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో కంప్యూటర్ బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ, మరో మంచి కార్యక్రమానికి నాంది పలికామని, 'వైఎస్ఆర్ నేతన్న నేస్తం' ద్వారా 80వేల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. తన పాదయాత్రలో చేనేతల కష్టాలు చూశానని, ఇచ్చిన మాట ప్రకారం చేనేతలకు ఆర్థిక సాయం చేస్తున్నామని సీఎం అన్నారు. "వరుసగా మూడో ఏడాది నేతన్న నేస్తం ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నాం.మూడో విడత కింద రూ. 192.08 కోట్లు జమ చేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా చేనేతలకు ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఒక్కో చేనేత కుటుంబానికి రూ. 24వేల చొప్పున సాయం చేస్తున్నాం. భవిష్యత్‌లో కూడా ప్రతి చేనేత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అవినీతి, వివక్షకు తావులేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే నగదు జమ చేస్తున్నాం. అర్హత ఉండి జాబితాలో పేర్లు లేని వారు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆప్కో ద్వారా ఈ-మార్కెటింగ్ తీసుకొచ్చామని సీఎం జగన్ అన్నారు.మగ్గం కలిగిన, అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి ఏటా రూ. 24,000 చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం చేసింది. ఐదేళ్లలో ప్రతి లబ్ధిదారుడికి రూ. 1,20,000 చొప్పున ఆర్థిక సాయం అందనుంది. ఇప్పటికే 2 విడతల్లో సాయం అందగా తాజాగా మూడో విడత సాయాన్ని అందచేయడం ద్వారా అర్హులైన ప్రతి నేతన్నకు రూ. 72,000 చొప్పున ప్రయోజనం చేకూరనుంది. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నేతన్నలకు ప్రభుత్వం రూ. 383.99 కోట్లు అందచేసింది. మంగళవారం మూడో విడత కింద ఇచ్చిన రూ. 192.08 కోట్లతో కలిపితే నేతన్నలకు రూ. 576.07 కోట్ల సాయం అందించినట్లయింది.

# రిజర్వేషన్లపై 50 శాతం ఉన్న సీలింగ్‌ను రద్దు చేయాలి

### కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి




న్యూఢిల్లీ ఆగష్టు 10 లోక్‌సభలో ఇవాళ రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చ జరిగింది. స్పీకర్ ఓం బిర్లా కోరిక మేరకు విపక్ష సభ్యులు సభలో నినాదాలు ఆపేశారు. దీంతో ఆ బిల్లుపై చర్చ మొదలుపెట్టారు. మంత్రి వీరేంద్ర కుమార్ ఆ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ఓబీసీ జాబితా తయారు చేసేందుకు రాష్ట్రాలకే అధికారం ఇచ్చే రీతిలో ఓబీసీ సవరణ బిల్లును తీసుకువచ్చారు. ఈ సవరణ బిల్లు వల్ల దేశవ్యాప్తంగా వైద్యవిద్యలో సుమారు 4వేల మంది ఓబీసీలకు సీట్లు దక్కనున్నాయి.కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి ఈ నేపథ్యంలో లోక్‌సభలో మాట్లాడుతూ.. ఇది కీలకమైన బిల్లు కాబట్టే తాము చర్చలో పాల్గొంటున్నామన్నారు. ఈ బిల్లు పాస్ కావాలంటూ మూడవ వంత సభ్యులు కూడా అవసరమన్నారు. విపక్షాలే సభను అడ్డుకుంటున్నాయని ప్రభుత్వం చెబుతోందని, కానీ ప్రజల బాధలను వెలుగులోకి తెచ్చేందుకు తాము ప్రయత్నిస్తున్నామన్నారు. రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో కీలక పాత్ర పోషించిందన్నారు. పంచాయతీ రాజ్ చట్టం అమలులో రాజీవ్ గాంధీ పాత్రను ఆయన మెచ్చుకున్నారు. ఓబీసీ జాతీయ కమిషన్ 2018లో రాష్ట్రాల హక్కులను తీసుకున్నదని, మీరు చేసిన తప్పునే ఇప్పుడు మళ్లీ సరిదిద్దుతున్నట్లు చెప్పారు. యూపీ ఎన్నికల నేపథ్యంలో ఈ బిల్లును తెచ్చినట్లు అధిర్ ఆరోపించారు.రిజర్వేషన్లపై సీలింగ్‌ను పెంచాలని చాలా రాష్ట్రాలు భావిస్తున్నట్లు కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ అధిర్ తెలిపారు. కుల వ్యవస్థ ఉన్నందు వల్లే దేశంలో రిజర్వేషన్లు అవసరం వచ్చాయన్నారు. అణగారిన వర్గాలను అభివృద్ధిపరిచేందుకు రిజర్వేషన్ వ్యవస్థ తప్పదని అధిర్ తెలిపారు. జ్యోతిరావ్ పూలే గురించి కాంగ్రెస్ నేత మాట్లాడారు. మరాఠా రిజర్వే షన్ల గురించి చెప్పిన అధిర్.. మహారాష్ట్ర ప్రభుత్వ డిమాండ్‌ను పరిగణలోకి తీసుకోవాలని ఆయన కేంద్రాన్ని అభ్యర్థించారు. రిజర్వేషన్లపై 50 శాతం ఉన్న సీలింగ్‌ను రద్దు చేయాలని ఆయన కోరారు. అధిర్ రంజన్ మాట్లాడుతున్న సమయంలో సభలో సోనియా గాంధీ కూడా ఉన్నారు.-

# టీడీపీ నేతలకు మతిభ్రమించింది: మంత్రి శంకర్‌నారాయణ

అనంతపురం: టీడీపీ నేతలకు మతిభ్రమించిందని మంత్రి శంకర్‌నారాయణ మండిపడ్డారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం జగన్ సంక్షేమ పాలనను చూసి టీడీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని అన్నారు. ఎల్లోమీడియా ద్వారా టీడీపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. నేతన్న నేస్తం ద్వారా చేనేత కార్మికులను ఆదుకుంటున్నామని శంకర్‌నారాయణ పేర్కొన్నారు. రుణమాఫీ పేరుతో చంద్రబాబు మోసం చేయలేదా? బాబు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో చేనేత కార్మికుల ఆత్మహత్యలు చేసుకున్నారని, పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, కాలువ శ్రీనివాస్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత జగన్‌దే అని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పక్షపాతిగా సీఎం వైఎస్ జగన్ వ్యవహరిస్తున్నారని చెప్పారు.



# నేతన్న.. జగనన్న వేర్వేరు కాదు అన్నా!




అమరావతి: కరోనా కష్టకాలంలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వరుసగా మూడో ఏడాది 'వైఎస్సార్ నేతన్న నేస్తం' అమలు చేయడం పట్ల లబ్దిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆపత్కాలంలో సంక్షేమ పథకాలతో తమకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం వివిధ కలెక్టరేట్ల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం జగన్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా కడప నుంచి వైఎస్సార్ నేతన్న నేస్తం లబ్దిదారు మాట్లాడుతూ.. "మీ తండ్రిగారు మాకు విద్యాదానం చేశారు. ఫీజు రీయింబర్స్ పథకం పెట్టారు.. నా కుమారుడు ఇంజనీరింగ్ చదివి ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలకు మీ తండ్రి గారు ప?రవేశ పెట్టిన ఆరోగ్య శ్రీ ద్వారా లబ్దిపొందుతున్నారు. ప్రతీ నెల రేషన్, నిత్యావసర సరుకులు ఇంటివద్దకే వస్తున్నాయి. మీ పాలనతో మా తలరాతను మార్చారు. మీరు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో భార్యా పిల్లలతో సంతోషంగా ఉన్నాం" అని కృతజ్ఞతలు తెలిపారు.ఎవరూ చేయనంతంగా సాయం చేశారు. నేను ఉన్నానంటూ మాకు కోసం ఆలోచన చేశారు. మా కుటుంబాలకు అండగా నిలిచారు. నవరత్నాల్లో భాగంగా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. రైతు మిత్ర, వాహన మిత్ర ఇలా ఎన్నో పథకాలు మాకు కోసం పెట్టారు. ఈ ఘనత మీదే. అందువల్లే మా కుటుంబాలు మిమ్మల్నే తలుస్తున్నాయి. కార్పోరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను మార్చడం ఎంతో అభినందనీయం. మీరే కావాలన్నా.. మీరు మళ్లీ మళ్లీ రావాలన్నా. నేను ఉన్నానంటూ మాకు అండగా నిలిచారు. - మహిళా లబ్దిదారు, గుంటూరు."20 ఏళ్లుగా నేత నేస్తున్నా. కొన్ని రోజుల క్రితం నా భర్త చనిపోయారు. అలా కష్టాల్లో కూరుకుపోయిన సమయంలో.. మీ పుట్టిన రోజు నాడు తొలి విడత నేతన్న నేస్తం ద్వారా రూ. 24 వేలు వేసి మమ్మల్ని ఆదుకున్నారు. చేనేత అంతరించే పోయే సమయంలో మీరు మమ్మల్ని ఆదుకున్నారు. నేనున్నానంటూ మా కుటుంబాల్లో వెలుగు చూపించారన్నా మీ దయతో బతుకున్నా. నాకు బాబు, పాప.. మీరిచ్చిన అమ్మఒడి పథకంతో చదివించుకోగలిగాం. బాబు ఇంటర్. మా పాప వాలంటీర్‌గా పనిచేస్తోందన్నా. నేతన్న నేస్తం పథకం, ఆసరా పథకం కూడా మమ్మల్ని నిలబెట్టింది. మాకు రోజంతా కష్టపడితే మాకు రెండొందల వచ్చేవి.. మీరు నేతన్న నేస్తం ప్రవేశపెట్టిన తర్వాత మా పరిస్థితి చాలా మెరుగ్గా ఉంది. నేత మీద ఇప్పుడు లాభం పొందుతున్నా. సొంతింటి కల ఉండేదన్నా. నాకు ఇల్లు స్థలం వచ్చింది. శ్రావణంలో ఇల్లు కట్టుకుంటా అన్నా. మీ పరిపాలనలో ఎల్లప్పుడూ ఇలాగే చల్లగా ఉండాలన్నా. మీతో మాట్లాడటం సంతోషంగా ఉందన్నా. థాంక్యూ అన్నా".మాది నిరుపేద కుటుంబం. మా కష్టాలు తీర్చడానికి ఎవరు వస్తారని ఎదురుచూశాం.. అలాంటి సమయంలో మీరొచ్చారు.. దేవుడిలా మీరొచ్చారు. మీరు పాదయాత్రకి వచ్చినప్పుడు నేను ఉన్నాననే ధైర్యం చెప్పారు.. అది చేసి చూపించారు. మాకు వచ్చిన కష్టాలు తీరుస్తూ అండగా నిలిచారు. మీరిచ్చిన భరోసా, ఆర్థిక సాయంతో ఇప్పుడు మా కుటుంబ ఆదాయం కూడా పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతీ చేనేత కార్మికుడు మూడు పూటల కడుపు నిండా తింటున్నాడంటే అది మీ వల్లే సార్. రుణమాఫీ, అమ్మబడి, ఆరోగ్య శ్రీ వంటి పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నాం. మీరు ప్రతీ చేనేత కార్మికుడు గుండెల్లో గుడిని కట్టుకున్నారు.

# ఓబీసీ బిల్లుకు వైఎస్సార్‌సీపీ సంపూర్ణ మద్దతు

న్యూఢిల్లీ: లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓబీసీ సవరణ బిల్లుకు వైఎస్సార్‌సీపీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఎంపీలు మంగళవారం ఢిల్లీలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ.. ఓబీసీ బిల్లుకు వైఎస్సార్‌సీపీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ఓబీసీలను గుర్తించే అధికారం రాష్ట్రాలకు ఇవ్వడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఏయే కులాలు వెనకబాటు తనంలో ఉన్నాయో.. రాష్ట్ర ప్రభుత్వాలకే అవగాహన ఉంటుందన్నారు.ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడ్డ ఓబీసీలకు ఈరోజు వరకు పూర్తిగా న్యాయం జరగలేదని రాజ్యసభ ఎంపీ మోపిదేవి వెంకటరమణ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా ఓబీసీల రిజర్వేషన్లను పలుమార్లు కేంద్రం దృష్టికి తెచ్చారని గుర్తు చేశారు. ఓబీసీ బిల్లును స్వాగతిస్తున్నామని తెలిపారు. బీసీ వర్గాల అభ్యున్నతి కోసం కేంద్రం కేటాయిస్తున్న బడ్జెట్ నామమాత్రం బడ్జెట్ అని విమర్శించారు. అదే ఏపీలో సీఎం జగన్ బీసీల అభివృద్ధి కోసం 30 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే..మరి 29 రాష్ట్రాలు ఉన్న కేంద్ర ప్రభుత్వం వెయ్యి కోట్లు మాత్రమే కేటాయించడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు.సుమారు 67 ఏళ్ల నుంచి ఓబీసీ కేటగిరీ కింద వెనకబడి ఉన్న కులాలకు ఇన్ని సంవత్సరాలుగా అన్యాయం జరుగుతుందని వైఎస్సార్‌సీపీ లోక్‌సభ ఎంపీ మార్గాని భరత్ అన్నారు. వారికి ఈ రోజు కేంద్ర ప్రభుత్వం విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ఈ బిల్లును తీసుకురావడం మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు కేంద్ర గుర్తించలేని ఓబీసీ కులాలు సుమారు 671 ఉన్నాయని, ఈ బిల్లు ద్వారా వారికి ప్రయోజనం చేకూరుతుందన్నారు.

# సంపాదకీయం

బుధవారం 11 ఆగస్టు 2021

## దేశంలోనూ...భారీగా అప్పులు

ఒకప్పుడు అప్పు చేయడానికి ఎవరైనా వెనకాడేవారు. కాలక్రమంలో అప్పు చేయడం అనివార్యమైంది. అది కాస్తా ఫ్యాషనైంది. ఇప్పుడు అసలు అప్పు చేయని వ్యక్తులు, సంస్థలు, వ్యవస్థలు, ప్రభుత్వాలు ఏమైనా ఉన్నాయా అన్న ప్రశ్నకు సమాధానం దొరకడం కష్టమే. అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాల పేరుతో పలు రాష్ట్ర ప్రభుత్వాలు విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నాయి. దీనికి సంబంధించి ఎఫ్ఆర్ బీఎం (ఫిస్కల్ రెస్పాన్స్ బిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్ మెంట్) పరిమితులను అతిక్రమించేందుకు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధపడుతున్నాయి. ఎఫ్ ఆర్ బీ ఎం పరిమితిని పెంచమని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రాన్ని అదేపనిగా కోరుతున్నాయి. మరోపక్క రాష్రాల ఆర్థిక వ్యవహారాలను కొంతవరకు నియంత్రించే కేంద్ర ప్రభుత్వం పరిస్థితి సైతం అంత గొప్పగా లేదు. హస్తిన సర్కారు కూడా ఎడాపెడా అప్పులు చేస్తూ ప్రజల పైన భారం మోపడానికి వెనకాడటం లేదు. ప్రజల సంక్షేమం, అభివద్ధి కార్యక్రమాల కోసమే అప్పులు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వ పెద్దలు పేర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వ్యవహారాలను రాజ్యాంగపరంగా సంక్రమించిన కొన్ని పాక్షిక అధికారాలతో కేంద్రం కొంతవరకు నియంత్రించగలదు. కానీ కేంద్రమే ఎడాపెడా అప్పులు చేస్తుంటే ఏం చేయాలన్న ప్రశ్నకు సమాధానం దొరకదు. కేంద్ర ప్రభుత్వం అప్పు చూస్తే కళ్లు తిరగక మానవు. 2020 ? 21 తాత్కాలిక లెక్కల ప్రకారం దేశ జీడీపీ (స్థూల జాతీయోత్పత్తి ) రూ.197 లక్షల కోట్లు కాగా, అప్పుల భారం రూ.119 లక్షల కోట్లు కావడం గమనార్హం. జీడీపీలో కేంద్ర ప్రభుత్వ రుణ నిష్పత్తి 60.5 శాతం. ఏడాది కాలంలో కేంద్రం అప్పు 13.85 శాతం పెరిగిన తీరు చూస్తేఆందోళన కలగక మానదు. అంతకు ముందు ఏడాది జీడీపీలో రుణాల నిష్పత్తి 51.61 శాతం కాగా 2021-22లో 61.7 శాతానికి చేరింది. జీడీపీలో 3.5 శాతం విదేశీ రుణాలు కాగా, అంతర్గత రుణాలు 48.5 శాతం. ఇతర రుణాలు 8.5 శాతంగా ఉన్నాయి. 2019-2020లో విదేశీ అప్పుల శాతం 5 శాతం కాగా, 2020-21లో ఆరు శాతానికి పెరిగాయి. అంతర్గత రుణాలు 13.4 శాతం నుంచి 19.5 శాతానికి చేరాయి. ఆదాయానికి, ఖర్చుల మధ్య పొంతన లేకపోవడమే అప్పులకు కారణమని కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి ఆగస్టు మొదటివారంలో పార్లమెంటులో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా వెల్లడించారు. 2019-20 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం అప్పులు అక్షరాలా కోటీ నాలుగు లక్షల 99వేల 460 కోట్లు. అదేవిధంగా 2020-21 ఆర్థిక సంవత్సరంలో అప్పులు కోటీ 19 లక్షల 53వేల 758 కోట్లకు చేరుకోవడం గమనార్హం. అంటే ఏటా అప్పుల భారం పెరగడం అనివార్యమవుతోంది. అంతే తప్ప దానిని తగ్గించడం లేదా కనీసం పెరగకుండా చూసుకోవాలన్న ధ్యాస కేంద్ర పాలకులకు కలగడం లేదు. ఏటా రూ.26,781 కోట్ల చొప్పున గత ఎనిమిదేళ్ళుగా అప్పులు తీరుస్తోంది. చేస్తున్న అప్పులకు, చెల్లిస్తున్న రుణానికి పొంతన ఉండటం లేదు. జపాన్ సారథ్యంలోని ఆసియా అభివద్ధి బ్యాంకు (ఏడీబీ), బ్రిక్స్ దేశాల సారథ్యంలో చైనాలోని షాంఘై కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న న్యూ డెవలప్ మెంట్ (ఎన్ డీ బీ) తదితర బ్యాంకు, ఇతర బ్యాంకుల ద్వారా కేంద్ర ప్రభుత్వం అప్పులు పొందుతోంది . అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలే కాకుండా పాలకుల ఆడంబరాలకు పెద్దయెత్తున వ్యయమవుతోంది. ఆడంబరాలను తగ్గించుకుని, ఎన్నికల పథకాలను పక్కనపెడితే అప్పుల భారం తగ్గుతుంది. మరో వైపు పీ అప్పుల్లో ఉంది. రుణాంధ్ర ప్రదేశ్ అంటూ బీజేపీ నేతలు గుండెలు బాదుకుంటున్నారు. దాంతో మండుకొచ్చిన వైసీపీ నేతలు రివర్స్ అటాక్ మొదలెట్టారు. కేంద్రంలో మోడీ సర్కార్ అప్పులు తేకుండా ఏం చేస్తోంది అంటూ సూటిగానే సజ్జల రామకృష్ణారెడ్డి నిలదీశారు. అంతే కాదు బీజేపీ పాలిత రాష్ట్రాలలో అప్పులు చేయకుండా కొత్త నోట్లు ముద్రించుకుంటున్నారా అని కూడా నిగ్గదీశారు. దాంతో ఏపీ బీజేపీ పెద్దాయన సోము వీర్రాజుకు బాగా కోపం వచ్చింది. కేంద్ర పెద్దల గోత్రాలు అడగకూడదు, అది మహాపరాధం అంటూ ముక్కున వేలుపెట్టి మరీ వైసీపీ నేతలకు సుద్దులు చెబుతున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రలలో జీతాలు పెన్షన్లు ఇస్తున్నారుట. ఇక అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు కూడా బాగా సాగుతున్నాయట. ఏపీలో మాత్రం జీతాలకు ఠికానా లేదు కానీ ఎందుకొచ్చిన పౌరుషం వైసీపీ లీడర్లూ అంటూ సోము వీర్రాజు ఎకసెక్కమాడుతున్నారు. ఇది ఓకే అనుకున్నా ఈ మధ్యనే మధ్యప్రదేశ్ సర్కార్ ప్రభుత్వ ఉద్యోగులను భరించడం కష్టమని సగానికి సగం మందిని సెలవు మీద ఇంటికి పంపించేయాలని తీసుకొద్దామనుకున్న మహత్తరమైన పథకాన్ని గురించి సోము వీర్రాజు మరచిపోతే ఎలా అంటున్నారు వైసీపీ నేతలుఅక్కడికీ సరే అనుకున్నా బీజేపీ రాష్ట్రాలతో ఏపీకి పోలిక ఎక్కడిది అన్న మాట కూడా ఉంది. ఏపీ కొత్తగా పుట్టిన రాష్ట్రం కింద లెక్క. అడ్డగోలు విభజనతో అన్ని విధాలుగా నష్టపోయిన రాష్ట్రం. అసలే నానా రకాల ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఏపీకి రెండు సార్లు కరోనా వచ్చి మాడు పగిలేలా కొట్టింది. ఏపీలో పరిశ్రమలు లేవు, ఇతర రెవిన్యూ కూడా లేదు. మరి అప్పులు చేయకపోతే ఎట్లా అంటున్నారు వైసీపీ మంత్రులు. తమను ఆదుకోవాల్సింది పోయి ఇలా నిందలు వేయడం తగునా అని కూడ ఆగ్రహిస్తున్నారు. ఆ దిశగా పాలకులు అడుగులు వేస్తారా అన్నదే అసలు ప్రశ్న?

## కృష్ణ దాస్ లో కనిపించని దూకుడు

శ్రీకాకుళం, ఆగస్టు 10,(న్యూస్ పల్స్)శ్రీకాకుళం జిల్లా పెద్దాయన, వైసీపీలో సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు మంత్రి అవుతారా లేదా ? అన్నది ఇపుడు చర్చగా ఉంది. దసరా లోపులోనే జగన్ మంత్రి వర్గ విస్తరణ చేపట్టడం ఖాయంగా కనిపిస్తోంది. దాంతో ఉత్తరాంధ్రాలో ఉండేది ఎవరు, కొత్తగా వచ్చి చేరేది ఎవరు అన్న చర్చ అయితే వాడిగా వేడిగా ఉంది. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీనియర్ ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావుకు ఈసారి మంత్రి పదవి కచ్చితంగా దక్కుతుంది అని ఆయన అభిమానులు ధీమాగా ఉంటే అలాంటిది ఏమీ ఉండదని మరో వైపు అంటున్నారు. ధర్మనా క్రిష్ణదాస్ ని ఉప ముఖమంత్రిగా, రెవెన్యూ వంటి కీలక శాఖను ఇచ్చి మరీ జగన్ ప్రోత్సహిస్తున్నారు. అయితే విస్తరణలో క్రిష్ణదాస్ కి కూడా ఉద్వాసన ఖాయమని అంటున్నారు. ఎంతటి కీలకమైన శాఖ ఇచ్చినా కూడా ఆయన దూకుడు చూపించలేకపోతున్నారు అన్నదే ప్రధాన ఆరోపణ. క్రిష్ణ దాస్ సహజంగా మెత్తగా ఉంటారు. రాజకీయాల్లో అది కుదరదు. ధర్మాన ప్రసాదరావు దూకుడుగా ఉంటారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా విషయానికి వస్తే అవతల పక్కన ఉన్నది ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ అచ్చెన్నాయుడు. ఆయన అన్న కొడుకు రామ్మోహననాయుడు, వీరిద్దరూ జిల్లాలో టీడీపీకి ప్రాణం పోస్తున్నారు. పైగా గత ఎన్నికల్లో రాష్ట్రం అంతటా వైసీపీ స్వీప్ చేసినా రామ్మోహన్ నాయుడు ఎంపీగా వరుసగా రెండోసారి గెలిచారు. అటు అచ్చెన్నాయుడు టెక్కలిలో మళ్లీ గెలిచారు. వీరిద్దరే ఇటు జిల్లాలోనూ అటు రాష్ట్రంలోనూ టీడీపీకి ఫిల్లర్లుగా ఉన్నారు. అలాగే కూన రవికుమార్ మంచి దూకుడుగా ఉంటారు. ఆయన శ్రీకాకుళం జిల్లా పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడిగా ఉన్నారు. మరి ఇదే జిల్లాలో వైసీపీ నుంచి కూడా అలాంటి వారే ఉండాలన్నది జగన్ కోరికగా చెబుతున్నారు. రాజకీయాలలో తన వెంట నడిచారు అన్న విశ్వాసంతో క్రిష్ణ దాస్ కి ఇంతటి ఉన్నత స్థితిని జగన్ కల్పించారు. కానీ ఎన్నికల వేళ ఆయన నాయకత్వంలో వెళ్తే జిల్లాలో రిజల్ట్స్ తారుమారు అవుతాయన్న బెంగ అధినాయకత్వంలో ఉంది. అయితే క్రిష్ణదాస్ కంటే దూకుడు ఎక్కువగా ఉండే ధర్మాన ప్రసాదరావుకు మంత్రి పదవి దక్కుతుందా అన్నదే చర్చ. ధర్మాన ప్రసాదరావు సీనియరే కాదు, రాజకీయ వ్యూహాలు బాగా రచించగలరు, పైగా ప్రత్యర్థుల ఎత్తులను ఎప్పటికపుడు గమనిస్తూ చిత్తు చేయగలరు, అయితే ఆయనకు ప్రత్యర్థి పార్టీల నేతలతో లోపాయికారి ఒప్పందాలు ఉన్నాయన్నదే మైనస్ పాయింట్. రేపటి ఎన్నికల్లో ఎలాగైనా కింజరాపు ఫ్యామిలీని ఓడించాలనుకుంటున్న జగన్ కి ధర్మాన ప్రసాదరావు మీద నమ్మకం అయితే కుదరడంలేదుట. ఎందుకంటే కుల సమీకరణలకు ధర్మాన తలవంచేస్తారన్న టాక్ ఉంది. దాంతో జగన్ జిల్లాలో సరైన మొనగాడి కోసం చూస్తున్నారని టాక్. మొత్తానికి ధర్మాన ప్రసాదరావు ఆశలు తీరడం అయితే కష్టంగానే ఉంది.

## రాజధాని అజెండాగా 2024 ఎన్నికలు

గుంటూరు, ఆగస్టు 10, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి మాత్రమే అన్న ఏకైక ఎజండా తో తెలుగుదేశం ముందుకు వెళుతుంది. ఏపీ కి మూడు రాజధానులే ముద్దు అని సాగుతుంది వైసీపీ. ఇరువురు తమ ఎజెండా ల విషయంలో గత రెండేళ్ళుగా ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. ఈ రాజధానుల గోలతో ప్రజలకు ప్రస్తుతం పెద్దగా ఆసక్తి లేదనే తేలిపోయింది. స్థానిక ఎన్నికల్లో కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వైసీపీ రాజధానుల వివాదం తెరపైకి వచ్చాకా ఘన విజయాలనే అందుకుంది. అధికారపార్టీ దీనినే చూపిస్తూ టీడీపీ ని ఎగతాళి చేస్తుంది. అయినా టీడీపీ తన అనుకూల మీడియా ద్వారా తనగొంతు ఎలుగెత్తి వినిపిస్తూనే అమరావతి కోసం పోరాటం చేస్తుంది. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఏక రాజధాని కావాలా ? మూడు రాజధానులు కావాలా అనే అంశంతో రెండు ప్రధాన పార్టీలు ప్రజల ముందుకు రావడం ఖాయమే. ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్ర, రాయలసీమ వాసులకు సమాధానం చెప్పుకోవడం టీడీపీ కి కష్టం గానే మారుతుంది. అమరావతి నుంచి రాజధానుల తరలింపు వైసీపీ చేసినా చేయకపోయినా తెలుగుదేశం అడ్డుపడటం వల్లే ఏమి చేయలేకపోయామని వాదన తో రాయలసీమ, ఉత్తరాంధ్రాల్లో లబ్ది పొందే అవకాశం లభిస్తుందన్నది అధికారపార్టీ దీర్ఘ వ్యూహంలో భాగంగా కనిపిస్తుంది. ఇక కోస్తా ఆంధ్రా ప్రాంతవాసులకు రాజధానుల అంశం పై ఎక్కడ ఉన్నా పెద్దగా పట్టింపులు లేనట్లే జనాభిప్రాయం వినిపిస్తుంది. అమరావతి ఉద్యమం కేవలం రియల్ వ్యాపారం కోసం, ఒక కులంలో కొందరు పెద్దల లబ్ధికోసమే సాగుతుందన్న వైసీపీ ప్రచారం బలంగా ప్రజల్లో ఉండటమే జనం పట్టించుకోకపోవడానికి రీజన్ అంటున్నారు. వచ్చేది లేదు పోయేది లేదంటున్నారు. టీడీపీ చేపట్టిన ఉద్యమాలకు ఆ పార్టీ వారు తప్ప ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి పాల్గొనకపోవడం గమనిస్తే గోదావరి జిల్లాల వాసులు తమకు పోయేది లేదు వచ్చేది లేదన్న ధోరణి కనబరుస్తుండటం గమనార్హం. ఇక ప్రకాశం, నెల్లూరు జిల్లాల వాసులు అంత సీరియస్ గా లేరన్నది తేలిపోతుంది. కేవలం కృష్ణా, గుంటూరు జిల్లాలకు సంబంధించిన వారైనా ఈ పరిణామాం వ్యతిరేకిస్తారా అంటే రాజధాని ప్రాంతంలో భూసేకరణ జరిపిన రైతుల్లో తప్ప సామాన్యులు సీరియస్ గా లేకపోవడం చర్చనీయం. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు పెద్దగా ఆసక్తి అవసరం లేని ఈ అంశం ఒక్కటి మాత్రమే పట్టుకుని వేలాడుతున్న టీడీపీ అధిష్టానం వచ్చే ఎన్నికలకు ఇబ్బందుల్లో పడుతుందేమో అన్న ఆందోళన అటు సీమ ఇటు ఉత్తరాంధ్ర ప్రాంత క్యాడర్ లో గుబులు రేగుతుంది. దీన్ని వారు అధిష్టానానికి నివేదించినా టీడీపీ అధినేత తగ్గేదే లే అంటూ ఉండటం విశేషం.

## మంత్రి వర్సెస్ ఎంపీ....

విజయనగరం, ఆగస్టు 10, (న్యూస్ పల్స్)విజయనగరం జిల్లా అంటే సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ ఇలాకా అని వేరేగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఉత్తరాంధ్రలో విజయసాయిరెడ్డి అడుగుపెట్టాక ముందు విశాఖ మీద పట్టు సాధించారు. ఆ తరువాత శ్రీకాకుళం జిల్లాను కూడా పొలిటికల్ గా తన కంట్రోల్ లోకి తెచ్చుకున్నారు. ఇపుడు మిగిలింది విజయనగరం జిల్లా. ఇది బొత్స సత్యనారాయణ రాజకీయ కోట. కానీ జగన్ కుడిభుజం లాంటి సాయిరెడ్డి సై అంటే ఇక్కడ కూడా సమీకరణలు ఒక్కసారిగా తారుమారు అవాల్సిందే. ఇపుడు అదే జరుగుతోంది మరి. విజయనగరం జిల్లాలో అంతా తనవాళ్ళకే టికెట్లు తెచ్చుకుని హల్ చల్ చేస్తున్న బొత్స సత్యనారాయణ కు మెల్లగా చెక్ పెట్టేస్తోంది అధినాయకత్వం. విజయనగరం జిల్లా ఎంపీ బెల్లాల చంద్రశేఖర్ అంటే బొత్స సత్యనారాయణ కు దగ్గర బంధువు. అన్నింటికీ మించి బొత్సకు నీడ. అయితే కొంతకాలంగా ఎంపీకి మంత్రికి బాగా దూరం పెరిగింది అంటున్నారు. దానికి చాలా కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా ఎంపీని కేవలం తన రాజకీయ అవసరలకే వాడుకుంటున్నారు అన్నది తెలిసిన విషయమే. వైఎస్సార్ సీఎం గా ఉన్నపుడు బొత్స సత్యనారాయణ తన సతీమణి ఝాన్సీని బొబ్బిలి ఎంపీ ఉప ఎన్నికల్లో పోటీకి దింపారు. అప్పటికి ఆమె జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా ఉన్నారు. ఆమె ఎంపీ కావడంతో ఆ సీటుని నమ్మిన బంటు అయిన బెల్లానకు ఇచ్చారు. ఇక 2014 నాటికి బెల్లానను ముందుగా వైసీపీలోకి పంపించింది బొత్సే అంటారు. తీరా బొత్స వచ్చాక చీపురుపల్లి సీటు తాను ఎగరేసుకుపోయారు. ఇక 2019 ఎన్నికల్లో విజయనగరం నుంచి ఎంపీ సీటుకు కూడా బొత్స సత్యనారాయణ తన సతీమణినే ప్రతిపాదించారు. కానీ అప్పటికే ఎక్కువ సీట్లు జగన్ ఆయన ఫ్యామిలీకి ఇవ్వడంతో నో చెప్పారట. దాంతో మళ్ళీ నీడలాంటి బెల్లానను వాడుకున్నారు. అలా చివరి నిముషంలో ఆయన ఎంపీ అయ్యారు. ఇపుడు చూస్తే ఎంపీని పక్కన పెట్టి అంతా అన్నట్లుగా కథ నడుపుతున్నారు. మరో వైపు చూస్తే 2024 నాటికి బొత్స ఝాన్సీయే విజయనగరం ఎంపీ అని బొత్స క్యాంప్ అపుడే ప్రచారం చేస్తోంది. దాంతో ఆయన వెంట ఉంటే తన రాజకీయ జీవితం ముగిసిపోయినట్లే అని భావించిన బెల్లాన ఏకంగా విజయసాయిరెడ్డికే చేరువ అయ్యారు అన్నది టాక్. ఇక బెల్లాన జిల్లా రాజకీయాల్లో దూకుడు పెంచేశారు. తనదైన శైలిలో ఆయన కేంద్ర మాజీ మంత్రి అశోక్ మీద విమర్శలు చేస్తున్నారు. అశోక్ మీద ప్రత్యక్షంగా విమర్శలు చేయడానికి బొత్స సత్యనారాయణ ఎపుడూ ముందుకురారు అన్నది తెలిసిందే. జిల్లాలో ఉన్న తెర వెనక బంధాలు అటువంటివి అంటారు. దాంతో విజయసాయిరెడ్డి ప్రోత్సాహంతో బెల్లాన అశోక్ మీదనే బాణాలు వేస్తున్నారు. జిల్లా రాజకీయాల్లో మరికొంతకాలం కొనసాగాలని అనుకుంటున్న ఆయన బొత్స సత్యనారాయణ మాదిరిగా చక్రం తిప్పాలని చూస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో విజయసాయిరెడ్డి ఆశీస్సులతో ఏకంగా చీపురుపల్లి నుంచి ఎమ్మెల్యేగా పోటీకి దిగాలనుకుంటున్నారు. అంటే బొత్స సత్యనారాయణ కే ఎసరు అన్న మాట. చూడాలి మరి ఈయన పాలిటిక్స్ కి బొత్స మార్క్ రియాక్షన్ ఎలా ఉంటుందో.

## పులిచింతల.. తీరెదెప్పుడు

గుంటూరు, ఆగస్టు 10, (న్యూస్ పల్స్)పులిచింతల డ్యామ్ గేటు కొట్టుకుపోయింది. అంతే అటు విపక్షానికి కొత్త అస్త్రం దొరికింది. చూశారా నాసిరకం నిర్మాణాలు అంటూ గగ్గోలు మొదలైంది. అంతే స్థాయిలో అధికారపక్షం విపక్షంపై విరుచుకుపడుతుంది. డ్యామ్ లోపాలపై మీ హయాంలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికను పట్టించుకోకపోవడం వల్లే గేటు కొట్టుకుపోయింది అంటూ ఎదురుదాడి. రాజకీయాల సంగతి ఎలా ఉన్నా ప్రాజెక్ట్ ల వంటి అంశాల్లో విమర్శలకన్నా జరగాలిసిన పని పక్కకు పోతుంది. పులిచింతల తాము అంటే తాము నిర్మించాం అని గొప్పలు పోయిన ఏపీలోని ప్రధాన పార్టీలు గేటు కొట్టుకుపోయాక ఆ తప్పు మీ వల్లే కాదు మీ వల్లే అంటూ ఒకరిమీద మరొకరు అభాండాలు వేసుకోవడం గమనార్హం. జరిగిన ప్రమాదం ఎలానూ జరిగి పోయింది. తక్షణం దృష్టి పెట్టాలిసిన అంశాలు చాలానే ఉన్నాయి. ఇది ఒక్క పులిచింతల సమస్యే కాదు. చంద్ర బాబు సమయంలోను చాలా ప్రమాదాలు సాగునీటి ప్రాజెక్ట్ ల విషయంలో జరిగాయి. అప్పుడు కూడా వైసిపి ఇదే ధోరణి తో విమర్శలు చేయడమే పనిగా పెట్టుకుంది. ఇప్పుడు టిడిపి అదే పంథా లో సాగుతుంది. ప్రభుత్వాలు మారినా మారకపోయినా అధికారులు ఉన్నవారే ఉంటారు. ఇలాంటి రాజకీయాల కారణంగా అసలు దోషులు హాయిగా తప్పుకుంటున్నారు. 1986 లో వచ్చిన గోదావరి వరదలకు కాటన్ బ్యారేజ్ తీవ్రంగా దెబ్బతింది. దీన్ని ఆధునీకరించి తిరిగి నిర్మించారు. అయినప్పటికి ఈ బ్యారేజ్ లో అనేక లోపాలు పైన అప్రోచ్ పూర్తిగా అధ్వానం అయ్యి కనిపిస్తుంది. ఇదే రకంగా ప్రకాశం బ్యారేజ్ అంశంలో కానీ, నాగార్జున సాగర్ డ్యామ్, శ్రీశైలేం డ్యామ్ వంటి ప్రాజెక్ట్ ల నిర్వహణలో అనేక లోపాలతోనే కొనసాగుతున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వీటిపై దృష్టి పెడుతున్న ప్రభుత్వాలు ఆ తరువాత రాష్ట్రానికి అన్నం పెట్టె ప్రాజెక్ట్ ల నిర్వహణ గాల్లోనే పెడుతున్నాయి. నిరంతర పర్యవేక్షణ తో పాటు అత్యాధునిక మార్పులు చేస్తూ సాగునీటి రంగాన్ని కొత్తపుంతలు తొక్కించాలిసింది పోయి కేవలం రాజకీయాల కోసమే ప్రతీ అంశాన్ని వినియోగిస్తున్నాయి పార్టీలు. ఇప్పటికే పక్క రాష్ట్రాలతో జలజగడాలు చాలవన్నట్లు ప్రమాదవశాత్తు జరిగే సంఘటనలను పెద్దవి చేయడం ఏపీ లో రివాజుగా మారడం ప్రజల దౌర్భాగ్యంగానే కనిపిస్తుంది. తక్షణం వరదలు తగ్గాకా రాష్ట్రంలోని ప్రాజెక్ట్ లన్నిటిపై పూర్తిస్థాయి సమీక్ష జరిపి భద్రతాపరంగా ఉన్న లోపాలను గుర్తించి ప్రమాదాలను ముందే అరికట్టే ప్రక్రియకు శ్రీకారం చుట్టాలి.

## చెవిరెడ్డికి అమర్ రాజా టెన్షన్

తిరుపతి, ఆగస్టు 10, (న్యూస్ పల్స్)ఏపీలో ఇప్పుడు టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్‌కు చెందిన అమరరాజా ఫ్యాక్టరీ వివాదం హాట్ టాపిక్‌గా మారింది. ప్రభుత్వమే తామే అమరరాజా ప్లాంట్‌ను ఇక్కడ నుంచి తరలించేయమని చెప్పామని క్లారిటీ ఇచ్చేసింది. ఎప్పుడో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 30 ఏళ్ల క్రితం ఆయనే ప్రభుత్వం తరపున భూమి ఇచ్చి మరీ ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయించారు. దేశంలోనే నెంబర్ వన్ ఫ్యాక్టరీలలో ఒకటిగా ఉన్న ఈ సంస్థ వల్ల ప్రత్యక్షంగాను, పరోక్షంగాను 75 వేల మంది ఉపాధి పొందుతున్నారు. ఈ ఫ్యాక్టరీ చంద్రగిరి నియోజకవర్గంలో ఉంది. కనీసం గల్లా ఫ్యామిలీకి 20 వేల ఓటు బ్యాంకు పక్కగా ఉంటోంది. ఇక్కడ పనిచేసే ఉద్యోగులు అందరూ ముందు నుంచి గల్లా ఫ్యామిలీకి సపోర్ట్‌గా ఉంటున్నారు. అందుకే ఇక్కడ గల్లా అరుణకుమారి నాలుగు సార్లు విజయం సాధించారు. 2009 ఎన్నికల్లో ఇక్కడ పోటీ చేసిన గల్లా అరుణ రోజాపై 10 వేట ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కేవలం గల్లా అరుణ ఫ్యాక్టరీలో పనిచేసే ఓటర్లు వన్‌సైడ్‌గా ఓట్లేయడంతోనే నాడు ఆమె గట్టెక్కారన్న టాక్ ఉంది. అయితే ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం ఇక్కడ ఫ్యాక్టరీనే తప్పించేయడంతో ఇక్కడ పనిచేసే 75 వేల మంది నిరుద్యోగులు కానున్నారు. ఇప్పటికే ప్లాంటును తమిళనాడు తరలిస్తున్నట్టు యాజమాన్యం ప్రకటించింది. అయితే ఈ ప్రభావం చిత్తూరు జిల్లాపై ఎక్కువగానే ఉంటుందంటున్నారు. అదికూడా వైసీపీకి కంచుకోటగా ఉన్న చంద్రగిరి నియోజకవర్గంలో ఇది మరింత ఎక్కువుగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. చంద్రగిరిలో చివరిసారిగా 1994లో అది కూడా ఎన్టీఆర్ ప్రభంజనంలో మాత్రమే టీడీపీ గెలిచింది. అది కూడా చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు పోటీ చేసి గల్లా అరుణను ఓడించారు. ఆ తర్వాత వరుసగా మూడు సార్లు గల్లా అరుణ గెలిచారు. ఇక గత రెండు ఎన్నికల్లోనూ ఇక్కడ నుంచి వైసీపీ ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి గెలుస్తూ వస్తున్నారు. ఈ నియోజకవర్గాన్ని ఆయన తన కంచుకోటగా మార్చుకున్నారు. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో ఇక్కడ టీడీపీ ఒకటి రెండు పంచాయతీలు తప్పా అన్ని చోట్ల వైసీపీ విజయం సాధించిందిగల్లా కుటుంబం ద్వారా ఉపాధి పొందిన వేలాది మంది ఓట్లతో ఇక్కడ ఎప్పుడూ ఆ ఫ్యామిలీ సునాయాసన విజయం సాధిస్తూ వచ్చింది. గత ఎన్నికల్లో ఇక్కడ చెవిరెడ్డి భాస్కరరెడ్డి 41 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు. అయితే ఇప్పుడు అమరరాజా దెబ్బతో కనీసం 20 వేల పై చిలుకు ఓట్లు ప్రభావితం అవుతాయని అంచనా వేస్తున్నారు. ఇందులో కొన్ని టీడీపీ వాళ్లవి ఉన్నా కూడా ఉపాధి కోల్పోయిన వారు ఆ కసితో వైసీపీకి వ్యతిరేకంగా ఓట్లు వేస్తారా ? లేదా జగన్ సంక్షేమం వైపే మొగ్గు చూపుతారా ? అని రకరకాల చర్చలు అయితే నడుస్తున్నాయి. మరి చంద్రగిరి ఓటరు ఏం చేస్తారన్నది పక్కన పెడితే స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డికి కాస్త టెన్షన్ అయితే స్టార్ట్ అయ్యిందట.

## తాడో పేడోకు సిద్ధమవుతున్న జనసేనాని

విశాఖపట్టణం, ఆగస్టు 10, (న్యూస్ పల్స్)నసేన అధినేత పవన్ కల్యాణ్ ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకున్నా ఆయన సంతృప్తికరంగాలేరు. బీజేపీ తో వెళితే అధికారానికి మరో ఐదేళ్ల పాటు దూరం కాక తప్పదని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. ఇప్పటికే పార్టీ నేతల్లోనూ, క్యాడర్ లోనూ నిరుత్సాహం నెలకొంది. మరో ఐదేళ్లు అధికారం దక్కకపోతే పార్టీని మూసివేయడం తప్ప పవన్ కల్యాణ్ కు మరో మార్గం లేదు. అందుకే బీజేపీతో తెగదెంపుల కోసం వేచిచూస్తున్నారని సమాచారం. విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్య ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను ప్రతి ఒక్కరూ తప్పుపడుతున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం ప్రయివేటీకరణ వైపు మొగ్గు చూపుతుంది. ఇప్పటికే విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రయివేటీకరించవద్దని పవన్ కల్యాణ్ ఒకసారి ఢిల్లీ వెళ్లి బీజేపీ పెద్దలను కలసి వచ్చారు. కానీ వారి నుంచి స్పష్టమైన హామీని పొందలేకపోతున్నారు. నిజానికి విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యపై పవన్ కల్యాణ్ కు గళమెత్తాలని ఉంది. పోరాడాలన్న భావన ఉంది. కానీ బీజేపీతో ఉన్న పొత్తు అడ్డంకిగా మారింది. స్టీల్ ప్లాంట్ ను ప్రయివేటీకరిస్తే బీజేపీతో పాటు ఆ ప్రభావం తన పార్టీపై కూడా పడుతుందని పవన్ కల్యాణ్ కు తెలియంది కాదు. అందుకే సమయం కోసం వేచి చూస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోసారి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ అంశంపై ఢిల్లీ వెళ్లి రావాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అప్పటికీ సానుకూలత రాకపోతే ఆ కారణంతో బీజేపీ నుంచి బయటకు రావాలని పవన్ కల్యాణ్ ఆలోచనగా ఉంది. ఏమీ చేయకుండా ఉంటే తాను రాజకీయంగా నష్టపోక తప్పదని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. ఈ సమస్యతో పాటు కాపు రిజర్వేషన్లపై కూడా పవన్ కల్యాణ్ ఒక స్టాండ్ ను ప్రకటించే అవకాశముందంటున్నారు. మొత్తం మీద ఏదో ఒక కారణంతో బీజేపీ నుంచి బయటపడేందుకే పవన్ కల్యాణ్ ప్రయత్నిస్తున్నారన్న టాక్ నడుస్తుంది.

## సింధూకు టైముందంట...

విజయవాడ, ఆగస్టు 10, (న్యూస్ పల్స్)అంతర్జాతీయ బాడ్మింటర్ క్రీడాకారిణి తాజాగా ఒలింపిక్స్ లో దేశానికి కాంస్య పతకాన్ని తీసుకువచ్చిన పీవీ సింధు మీద వైసీపీ సర్కార్ కోటి ఆశలు పెట్టుకుంది. ఆమెను ముందు పెట్టి ఏపీలో క్రీడాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడిఉందని చెప్పాలనుకుంటున్నారు. ఇక పీవీఎ సింధుకు జగన్ సర్కార్ వచ్చిన తరువాత మంచి ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. తాజాగా ఆమె కాంస్యం గెలుచుకుని వస్తే ముప్పయి లక్షల రూపాయల చెక్కుని అందించారు. దీని కంటే ముందు విశాఖలో రెండు ఎకరాల అతి విలువైన ప్రభుత్వ స్థలాన్ని పీవీ సింధుకు కేటాయించారు. అక్కడ బాడ్మింటన్ అకాడమిని సింధు ఏర్పాటు చేయాలనుకుంటోంది. విశాఖ మీద మోజు పెంచుకున్న వైసీపీ సర్కార్ క్రీడారాజధానిగా దాన్ని చూపించలనుకుంటోంది. అందులో భాగంగానే పీవీ సింధు అడగగానే విశాఖలోనే భూమిని అప్పగించారు. తాజాగా ఆమె ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంగా విశాఖలో బాడ్మింటన్ అకాడమిని సత్వరమే ప్రారంభించాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా ఆ పనులు చేపట్టి మరింతమంది సింధులను ఏపీకి అందించాలని కూడా జగన్ ఆమెను కోరారు. దానికి సరేనని చెప్పినా కూడా పీవీ సింధు విశాఖకు రావడం ఇప్పట్లో జరిగేది కాదని అంటున్నారు సన్నిహితులు. పీవీ సింధు మీడియాతో మాట్లాడిన సందర్భంగా తన మనసులో మాటలను బయటపెట్టారు. 2024లో జరిగే ఒలింపిక్స్ లో కూడా పాల్గొని గోల్డ్ మెడల్ దేశానికి తీసుకురావాలి అన్నది తన కలగా ఆమె చెబుతున్నారు. అలా కనుక చేయాలంటే ఇప్పటి నుంచే ప్రాక్టీస్ ఉండాలని కూడా భావిస్తున్నారుట. అకాడమీ పనులు మొదలుపెడితే తన కోచింగ్ తో పాటు అటెన్షన్ అన్నీ కూడా అటకెక్కుతాయని పీవీ సింధు భావిస్తోందిట. అందుకే ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని అలా కాపాడుకుంటూ 2024 తరువాతనే విశాఖ రావాలని ఆమె పక్కాగా ప్లాన్ చేసుకున్నారని టాక్. విశాఖను క్రీడలకు అతి ముఖ్య స్థావరంగా మార్చాలని జగన్ సర్కార్ ఆశిస్తోంది. ఐటీ పరంగా పెద్ద పీట వేస్తోంది. సినీ రంగాన్ని కూడా ఆహ్వానిస్తోంది. టూరిజం ప్రాజెక్టులు కూడా ప్రారంభించేందుకు ప్రతిపాదిస్తోంది.

# జిల్లాల పర్యటనలకు బాబు

విజయవాడ, ఆగస్టు 10, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు రానున్న ఎన్నికలు సవాల్ అనే చెప్పాలి. వచ్చే ఎన్నికల్లో తేడా కొడితే అది పార్టీ మనుగడకే ఇబ్బందిగా మారనుంది. జగన్ ను ఈసారి ఎన్నికల్లో ఎదుర్కొనడం అంత సులువు కాదని చంద్రబాబుకు తెలియంది కాదు. నిత్యం ప్రజల్లో ఉంటేనే బెటర్ అని చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటి వరకూ కరోనా కారణంగా చంద్రబాబు హైదరాబాద్ కే పరిమితమయ్యారు. ఇక కరోనా తగ్గుముఖం పడుతుండటంతో జిల్లా పర్యటనలకు చంద్రబాబు ప్లాన్ చేయాలని పార్టీ నేతలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.అధికారం కోల్పోయిన రెండేళ్ల పాటు ప్రజలకు కరోనా కారణంగా దూరంగా ఉండాల్సి వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వెళ్లినా అప్పుడు స్థానిక నేతలతో మనసు విప్పి చంద్రబాబు మాట్లాడలేకపోయారు. జూమ్ యాప్ ద్వారా తరచూ మాట్లాడుతున్నా వారు సమస్యలు నేరుగా అధినేతకుచెప్పుకోలేకపోతున్నారు. దీంతో చంద్రబాబు జిల్లా పర్యటనల్లో స్థానిక నేతల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది.జిల్లా కేంద్రంలో రెండు రోజుల పాటు చంద్రబాబు ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఒకరోజంతా నియోజకవర్గ నేతలతో విడివిడిగా సమావేశం కావాలని భావిస్తున్నారు. నియోజకవర్గంలోని ఇన్ ఛార్జితో మాత్రమే కాకుండా అక్కడ ఉండే ముఖ్యమైన నేతలతో సమావేశమై క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిని, బలం, బలహీనతలను తెలుసుకోవాలని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి గంట సేపు సమయం కేటాయించే అవకాశముంది.ముందుగా ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే చంద్రబాబు జిల్లాల పర్యటనకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ పార్టీ క్షేత్రస్థాయిలో బలంగా ఉంది. నాయకత్వ లోపమే ఎక్కువగా కన్పిస్తుంది. అందుకే బలంగా ఉన్న ప్రాంతం నుంచే చంద్రబాబు జిల్లాల పర్యటన చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. పార్టీ సమావేశాలతో పాటు ఒక రోజు స్థానికంగా ఉండే సమస్యలపై కూడా చంద్రబాబు ఆందోళన చేసేందుకు పార్టీ నేతలు ప్లాన్ చేస్తునట్లు సమాచారం.

# కనక దుర్గను దర్శించుకున్న వైవీ సుబ్బారెడ్డి

విజయవాడ ఆగస్టు 10, (న్యూస్ పల్స్)టీటీడీ బోర్డు చైర్మన్ వై వి సుబ్బారెడ్డి దంపతులు మంగళవారం ఉదయం ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు మేళతాళాలతో మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసారు. ఆలయ ఈవో భ్రమరాంబ సుబ్బారెడ్డి దంపతులకు లడ్డూ ప్రసాదాన్ని అమ్మ వారి చిత్రపటాన్ని అందించారు.సుబ్బారెడ్డి మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులతో ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రెండోసారి టీటీడీ చైర్మెన్ గా బాధ్యతలు స్వీకరించాను. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు. ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఆ కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని జగన్ మోహన్ రెడ్డి పాలన లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని సకాలంలో ప్రజలకు చేరాలని అమ్మవారిని వేడుకున్నాను. జలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కలియుగ దైవం అయిన వెంకటేశ్వరస్వామిని కోరుకుంటున్నానని అన్నారు...

# వల్లివేడు పంచాయతీ ఎస్.టి కాలనీలో నాటుబాంబులు కలకలం

**భయాందోళనకు గుర్తై ఉలిక్కిపడ్డ ఎస్.టి కాలనీవాసులు**

**మద్యం మత్తులో ఉన్న వ్యక్తి అక్కడి ఇండ్లపై నాటుబాంబులు వేస్తానని వీరంగం**

చిత్తూరు ఆగస్టు 10, (న్యూస్ పల్స్)నాటు బాంబు పేలి తృటిలో ప్రమాదం తప్పింది. రంగంలోకి దిగిన పాకాల పోలీసులు ఒక బ్యాగ్ కవర్ లో ఉన్న పది నాటు బాంబులను స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం వల్లివేడు పంచాయతీ ఎస్.టి కాలనీలో యానాది కృష్ణయ్య(47) నివాసం ఉంటున్నాడు. సోమవారం సాయంత్రం ఎనిమిది గంటల ప్రాంతంలో మద్యం సేవించి నాటు బాంబులతో కలకలం సృష్టించాడు.మద్యం మత్తులో ఒక నాటు బాంబు కింద వేయడంతో వెంటనే పేలిన ప్రమాదం చోటు చేసుకుంది. నాటు బాంబు పేలిన ప్రమాదంలో ఎవరికీ ప్రాణ నష్టం జరగలేదు. ఇతను మద్యం మత్తులో పక్క వాళ్లను దూషించి,మీ ఇళ్లపై నాటు బాంబులు వేస్తానని బెదిరించడంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే సంఘటనా స్థలానికి పాకాల పోలీసులు చేరుకుని పరిశీలించారు.నిందితుడు పరారీలో ఉన్నాడు.పాకాల పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడి కోసం గాలిస్తున్నారు.

# దమ్ముంటే దళితుల అభివృద్ధి పై చర్చ కు రావాలి.

**దేవస్థానం సిబ్బంది పై తిరగబడ్డ పురుషోత్త పురం గ్రామస్తులు**

విశాఖ దేవస్థానం సిబ్బంది పై పురుషోత్త పురం గ్రామస్తులు తిరుగబడ్డారు. కోర్టులో ఉన్న భూమిలో దేవస్థానం సిబ్బంది అన్యాయంగా తమ ఇల్లు ను కూలగొట్టడానికి వచ్చారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ లో దేవస్థానం అధికారులు పై ఫిర్యాదు చేసారు. లీగల్ గా ఉన్న తమ పై అన్యాయంగా కట్టుకున్న ఇల్లును కూలదోయడానికి వచ్చారంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేసారు. 1960 లో జరిగిన అగ్ని ప్రమాదంలో పూరి గుడిసెలు కాలిపోతే, అప్పటి ఇందిరమ్మ ప్రభుత్వం 250 గజాల చొప్పున 74 మందికి ఇల్లు మంజూరు చేశారని గ్రామస్తులు అన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు నలుగురు దేవస్థానం ఈవో లు మారిన ఈ సమస్య లేదు. మళ్లీ కొత్తగా ఈవో సూర్య కళ వచ్చినప్పటినుండి సమస్య వచ్చిందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. సంఘటనా స్థలానికి మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, 94 వ వార్డ్ కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు వచ్చారు. మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ మాట్లాడుతూ దేవస్థానం అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 2009 వైయస్ రాజశేఖర్రెడ్డి ప్రభుత్వం హయాంలో సుమారు 80 ఇళ్లకు దేవస్థానం అధికారులు అడ్డు పడకుండా ఇబ్బందులకు గురి చేయొద్దని స్పెషల్ జీవో తెచ్చారు. ఏ హక్కుతో ఇళ్లను కొల్లగొడుతున్నారు తెలియజేయవలసిందిగా దేవస్థానం ఈవో ను ప్రశ్నించారు. ఎమ్మెల్యే అదీప్ రాజు, మంత్రి అవంతి శ్రీనివాసరావు గత ఎలక్షన్ కు ముందు పంచ గ్రామాల సమస్యలు ఆరునెలలు పరిష్కరిస్తామని చెప్పిన నాయకులు ఇప్పుడు రెండున్నర సంవత్సరాలు గడిచిన కమిటీల పేరుతో కాలం గడిపిన దుస్థితి ఏర్పడిందని గండి బాబ్జి మండిపడ్డారు. అన్యాయంగా పేదల ఇళ్లపై దేవస్థానం అధికారులు తీరు మారకపోతే రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

# తెలుగు జాతిని ఉత్తేజపరిచిన శంకరంబాడి సుందరాచారి

**- ఘన నివాళ్లర్పించిన ఎమ్మెల్యే భూమన**

తిరుపతి ఆగస్టు 10, (న్యూస్ పల్స్)మనకు రాష్ట్ర గీతాన్ని అందించిన మహోన్నత వ్యక్తి శంకరంబాడి సుందరాచారి అని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. శంకరంబాడి సుందరాచారి 108 వ జయంతి సందర్భంగా స్థానిక లక్ష్మీపురం లోని శంకరంబాడి విగ్రహానికి మంగళవారం ఉదయం కరుణాకర రెడ్డి పుష్ప మాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి మాట్లాడారు. మా తెలుగు తల్లికి మల్లె పూదండ గీతాన్ని ఈనాటికీ తెలుగు ప్రజలను ఉత్తేజ పరుస్తోందన్నారు. తెలుగు భాష ఉన్నంత కాలం శంకరంబాడి అందరి హృదయాల్లో నిలిచి ఉంటారన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ మహోజ్వలమైన తెలుగు చరిత్ర, సంస్కృతిని కాపాడుకోవాలని, తిరిగి రాబోవు తరాలకు అందించడం మన కర్తవ్యం అన్నారు. యువతరం చైతన్యవంతులై తేనే నవ సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. మానవ వికాస వేదిక కన్వీనర్లు సాకం నాగరాజ, శైలకుమార్ మాట్లాడారు. తుడా చైర్మన్ గా భూమన కరుణాకర రెడ్డి తిరుపతి లో శంకరంబాడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. తెలుగు భాషా బ్రహ్మోత్సవాలను నిర్వహించారని గుర్తు చేశారు. శంకరంబాడి సుందరాచారి సాహితీ పీఠం అధ్యక్షురాలు డాక్టర్ మస్తానమ్మ మాట్లాడుతూ శంకరంబాడి తిరుపతి వీధుల్లో నడియాడిన మహాకవి అన్నారు. శంకరంబాడి సాహిత్యాన్ని ప్రతి ఒక్కరూ చదవాలన్నారు. డాక్టర్ గంగి సుహాసిని మా తెలుగు తల్లికి మల్లె పూల దండ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కార్పొరేటర్లు ఎస్ కె బాబు, కోటూరు ఆంజనేయులు, తమ్ముడు గణేష్ తాళ్లూరి ప్రసాద్ పాల్గొన్నారు.

# సునీల్ యాదవ్ ను ఇరికిస్తున్నారు

కడప మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలా మారింది. ఈ కేసులో సీబీఐ మరింత దూకుడుగా వెళుతుండగా.. పులివెందులకు చెందిన సునీల్ యాదవ్ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఆయన్ను ఈ కేసులో ఇరికించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కడపలో మీడియాతో మాట్లాడుతూ ఈ కేసు నుంచి తప్పించుకునేందుకు కొందరు పెద్ద నాయకులు తన అన్నని ఇరికిస్తున్నారని ఇదే కేసులో సీబీఐ కస్టడీలో ఉన్న సునీల్ తమ్ముడు కిరణ్కుమార్ యాదవ్ ఆరోపించారు. ఆ పెద్దవాళ్ళు, సీబీఐ అధికారుల నుంచి తమ కుటుంబానికి ప్రాణ హాని ఉందన్నారు.వివేకాను హత్య చేసిందోవరో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి, ప్రజలకు తెలుసన్నారు కిరణ్. సీబీఐ అధికారులు లేనిపోనివి సృష్టిస్తున్నారని.. అందులో భాగంగానే కాలువలో మారణాయుధాలు ఉన్నాయని వెతికిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. సునీల్ని నిందితుడిగా చూపేందుకు ప్రయత్నిస్తున్నారని.. కేసులో అసలు నిందితులు బయటపడతారనే భయంతోనే కడప మేయర్ సురేష్బాబు ఎస్పీని కలిసి ప్రతిపక్ష నేతలు చేసిన వ్యాఖ్యలపై ఫిర్యాదు సమర్పించారన్నారు. రెండేళ్లుగా మాట్లాడని వాచ్మన్ రంగన్న ఇప్పుడెందుకని సునీల్ పేరును వాంగ్మూలంలో చెప్పారని ప్రశ్నించారు.ఈ కేసు దర్యాప్తులో తమ కుటుంబానికి అన్యాయం జరుగుతోందని సీఎంను కలిసి చెప్పాలనుకుంటే సీబీఐ అధికారులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. వివేకా, సునీల్ల మధ్య ఆర్థిక లావాదేవీలు లేవని.. ఆయన రెండు, మూడుసార్లు తమ ఇంటికి కూడా వచ్చారన్నారు. ఈ కేసులో వివేకా కుమార్తె సునీత హైకోర్టుకు ఇచ్చిన జాబితాలోని 11 మంది అనుమానితులను సీబీఐ అధికారులు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. సునీల్ని ఈ హత్యలో ప్రమేయం ఉన్నట్లు ఒప్పుకోవాలని ఒత్తిడి చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుతో సునీల్కు కానీ, తమకు గాని ఎలాంటి సంబంధం లేదన్నారు

# రాష్ట్రంలో ఖాళీ ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి

**బీజేవైఎం ఆధ్వర్యంలో వినూత్నంగా నిరసన**

కోరుట్ల ఆగస్టు 10 తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల పైచిలుకు ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ బీజేవైఎం కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని నంది చౌరస్తా వద్ద బీజేవైఎం నాయకులు చెప్పులు కుడుతూ, బూట్లు పాలిష్ చేస్తూ వినూత్నంగా నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం బీజెవైఎం జిల్లా కార్యదర్శి సాడిగే మహేష్ ,పట్టణాధ్యక్షుడు ప్రవీణ్ సింగ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగుల ఉసురు పోసుకుంటూ తెరాస ప్రభుత్వ పెద్దలు పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని,నిరుద్యోగులకు ముప్పై రెండు నెలల నిరుద్యోగ భృతిని తక్షణమే చెల్లించాలనిరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రానున్న ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి దిమ్మతిరిగేలా నిరుద్యోగుల సత్తా చూపిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సుధవేణీ మహేష్, మొలుమురి రాజ మురళి,పట్టణ ప్రధాన కార్యదర్శిలు గిన్నెల శ్రీకాంత్, సీనియర్ నాయకుల చెన్నమనేని రంజిత్ రావు, బీజెవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శిలు చెట్లపెల్లి సాగర్, ఉపాధ్యక్షులు గొనేలా రాజశేఖర్, కంఠం శ్రీనివాస్, వోటరీకరి నవీన్, రాగంశెట్టి సాయికృష్ణ, నడికట్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నా సంపదలో 70 శాతం ఫౌండేషన్‌కే : డాక్టర్ రవీంద్రనాథ్



హైదరాబాద్ : గ్లోబల్ హెల్త్ ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు నగరంలోని ప్రసిద్ధ గ్లోబల్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ కె. రవీంద్రనాథ్ తెలిపారు. తన సంపదలో 70 శాతాన్ని ఫౌండేషన్‌కు ఖర్చు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఫౌండేషన్ ఏర్పాటుపై గ్లోబల్ ఆస్పత్రి వ్యవస్థాపకుడు ఈ మేరకు మంగళవారం ప్రకటన చేశారు. రూ.350 కోట్లతో ఫౌండేషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పిన రవీంద్రనాథ్.. హెల్త్ వర్సిటీ, పరిశోధన హబ్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.గ్లోబల్ హాస్పిటల్స్. చైర్మన్‌గా డాక్టర్ కె.రవీంద్రనాథ్ 1999లో దీన్ని స్థాపించారు. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, ముంబైలో తన శాఖలను కలిగిఉంది. కిడ్నీలు, కాలేయం, గుండె, ఊపిరితిత్తులతో సహా ఇతర అవయవ మార్పిడిలో ఆస్పత్రి ప్రసిద్ధి. 2 వేల పడకల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ప్రతీ ఏడాది 3 లక్షల మంది ఔట్ పేషెంట్స్, 50 వేల మంది ఇన్ పేషెంట్స్‌గా చికిత్స పొందుతున్నారు. ప్రతీ ఏడాది 18 వేల సర్జరీలు నిర్వహిస్తుంటారు. భారతదేశ ప్రముఖ సర్జన్లలో ఒకరైన కె. రవీంద్రనాథ్ తిరుపతి శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీ పూర్వవిద్యార్థి. గ్లాస్గో డ ఎడిన్‌బర్గ్ రాయల్ కాలేజీ ఆఫ్ సర్జన్స్‌కు చెందిన ఫెలో.

# బీ-52 బాంబర్లతో ఆఫ్ఘన్ ఎయిర్‌ఫోర్స్ దాడులు.. 100 మంది తాలిబన్ ఫైటర్లు మృతి!



కాబూల్: అమెరికా మద్దతుతో ఆఫ్ఘన్ ఎయిర్‌ఫోర్స్ సోమవారం తాలిబన్ల స్థావరాలపై విరుచుకుపడింది. అమెరికన్ ఎయిర్‌ఫోర్స్ సమకూర్చిన బీ-52 బాంబర్లతో ఈ దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో 100 మందికిపైగా తాలిబన్ ఫైటర్లు మృత్యువాత పడినట్లు అంచనా వేస్తున్నారు. కాందహార్, హెల్మాండ్ ప్రావిన్స్‌లలో ఈ దాడులు నిర్వహించినట్లు ఆఫ్ఘనిస్థాన్ రక్షణ శాఖ ట్వీట్ చేసింది. ఏఏఎఫ్ దాడుల్లో 47 మంది తాలిబన్ ఉగ్రవాదులు మృతి చెందగా.. మరో 25 మంది గాయపడ్డారు. దాండ్, ఝెరియా, తక్తపోల్ జిల్లాలతోపాటు కాందహార్ ప్రావిన్స్‌లోనూ సోమవారం రాత్రి ఈ దాడులు జరిగాయి.తాలిబన్లకు చెందిన 2 స్థావరాలు, ఒక వాహనం, 2 భారీ ఆయుధాలు కూడా ఈ దాడుల్లో ధ్వంసమయ్యాయి అని ఆఫ్ఘన్ రక్షణ శాఖ ట్వీట్ చేసింది. అటు హెల్మాండ్‌లో జరిగిన మరో దాడిలో 45 మంది తాలిబన్లు మృతి చెందారు. వీళ్లలో ముగ్గురు సీనియర్ కమాండర్లు కూడా ఉన్నారు. ఇక్కడ కూడా పెద్ద మొత్తంలో వాళ్ల ఆయుధాలను ధ్వంసం చేసినట్లు రక్షణ శాఖ వెల్లడించింది. ఆఫ్ఘనిస్థాన్ నుంచి అమెరికా దళాలు వెనక్కి వెళ్లిపోతున్న నేపథ్యంలో క్రమంగా అక్కడి ప్రాంతాలను తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు తాలిబన్లు ప్రయత్నిస్తున్నారు. దీంతో వాళ్లపై ఆఫ్ఘన్ సైన్యం ఎదురుదాడికి దిగుతోంది.

# వైసీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేదు

**మాజీ మంత్రి, తెలుగుదేశం నేత పీతల సుజాత**

అమరావతి ఆగస్టు 10 వైసీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేదని మాజీ మంత్రి, తెలుగుదేశం నేత పీతల సుజాత అన్నారు. మంగళవారం సుజాత మీడియాతో మాట్లాడుతూ.. దళితుల పట్ల సీఎం జగన్‌రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రెండేళ్ల వైసీపీ పాలనలో దళితులపై ఎన్నో అక్రమ కేసులు, వేధింపులు పెట్టిందని ధ్వజమెత్తారు. మంగళవారం టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత ర్యాలీని అడ్డుకోవడం ప్రభుత్వ పిరికి పంద చర్య అన్నారు. డాక్టర్ సుధాకర్‌ను వేధించి చంపేశారని పీతల సుజాత అన్నారు.అవినీతిని ప్రశ్నించిన డాక్టర్ అనితారాణి పట్ల అసభ్యంగా ప్రవర్తించారని దుయ్యబట్టారు. దళితులకు ఎవరు ఎంత మేలు చేశారో వైసీపీ ప్రభుత్వం చర్యకు రావాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దళితులను ఓటుబ్యాంకుగానే చూస్తున్నారన్నారు. దళితుల పట్ల కక్షసాధింపు ఆపకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు దిగుతామని వైసీపీ ప్రభుత్వాన్ని పీతల సుజాత హెచ్చరించారు.



# ఇంద్రకీలాద్రిలో పరిటాల సునీత

విజయవాడ ఆగస్టు 10, (న్యూస్ పల్స్)మాజీ మంత్రి పరిటాల సునీత ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమెకు అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. సునీత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసారు. పరిటాల సునీత మాట్లాడుతూ దేవినేని ఉమా మహేశ్వర పరామర్శించడానికి వచ్చాను. శ్రావణ మంగళవారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. రైతులు బాగుండాలని ఆ కనకదుర్గమ్మ ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరుకున్నానని అన్నారు.

# దివ్యాంగులకు బ్యాక్ లాగ్ ఉద్యోగ అ నియామక పత్రాలు అందజేసిన కలెక్టర్

నెల్లూరు ఆగస్టు 10, (న్యూస్ పల్స్)దివ్యాంగులకు బ్యాక్ లాగ్ ఉద్యోగాల నియామక పత్రాలు జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు విధులు బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో 2020- 21 సంవత్సరానికి సంబంధించి విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగులకు నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ప్రత్యేక నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తు చేసుకున్న ప్రతిభ కనపరిచిన అర్హులైన అభ్యర్థులకు 4 వతరగతి శ్రేణి లో పి హెచ్ మేస్త్రి , సబార్డినేట్, కాపలాదారు , పీహెచ్ వర్కర్, గ్యాంగ్ కూలి , కమాటి పోస్టులకు సంబంధించి అంధుల విభాగం నుండి 5 మందికి, శారీరక వైకల్యం విభాగం నుండి 5 మందికి మొత్తం 10మంది దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సంయుక్త కలెక్టర్ హరెంధిర ప్రసాద్ , అభివృద్ధి సంయుక్త కలెక్టర్ గణేష్ కుమార్ , విభిన్న ప్రతిభావంతుల, వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు నాగరాజ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ నియంత్రణకు మాస్క్, టీకానే రక్ష.

**సెట్నెల్ సీఈఓ పుల్లయ్య**

నెల్లూరు ఆగస్టు 10, (న్యూస్ పల్స్)ఆర్టీసీ బస్టాండ్, మద్రాస్ బస్టాండ్, కూరగాయల మార్కెట్ వద్ద పీఎంపీ,ఏపీడబ్ల్యూజే, రూడ్స్ సంయుక్త ఆధ్వర్యంలో నో మాస్క్, నో సేల్, నో ఎంట్రీ, నో రైడ్ పై అవగాహన మరియు ర్యాలీ, మాస్కుల పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెట్నెల్ సిఈఓ పుల్లయ్య, ఎన్జీవో నోడల్ అధికారి డా.మహిదర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవిడ్ నియంత్రణలో భాగంగా సోమ,మంగళ,బుధవారాలలో నో మాస్క్,నో సేల్,నో ఎంట్రీ,నో రైడ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, థర్డ్ వేవ్ వచ్చే సూచనలు ఉన్నందున ప్రతి ఒక్కరూ విధిగా మాస్క్ ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, సానిటైజ్ చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. పీఎంపీలు, రూడ్స్, ఏపీడబ్ల్యూజే సహకారంతో అవగాహన కల్పిస్తూ, మాస్కులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ఏపీ న్యూ డబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి ఈ సందర్భంగా గా ఎ. జయప్రకాష్ మాట్లాడుతూ ఆర్టీసీలో గాని,కూరగాయల మార్కెట్లో గాని చాలామంది మాస్క్ లేకుండా, భౌతిక దూరం పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇలాంటి వారివల్ల కోవిడ్ వ్యాప్తి చెందే అవకాశములు ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. పెళ్లిళ్లు, పండుగలు, ప్రయాణాలు ఇంకా కొద్దికాలం వాయిదా వేసుకుంటే మంచిదని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు .ప్రభుత్వ వైద్యశాలలో, సచివాలయాలలో వ్యాక్సిన్ వేస్తున్నారని, గర్భిణీ స్త్రీలు, పాలుఇచ్చే తల్లులుతోపాటు, అర్హత గలిగిన ప్రతిఒక్కరూ టీకా వేయించుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ రమాదేవి, రూడ్స్ అధ్యక్షులు షేక్ రసూల్, పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, సభ్యులు శేషయ్య, ప్రసాద్, శ్రీనివాసులు, వీరయ్య, శంకర్ రావు, చంద్ర శేఖర్, రాజేష్, నారాయణ, సుబాన్, నశ్రీన్, సెట్నెల్ సిబ్బంది గాయజ్, రవిచంద్ర, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా కౌన్సిలర్ దారుణ హత్య

నెల్లూరు ఆగస్టు 10, (న్యూస్ పల్స్)నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట పట్టణంలో వైఎస్సార్సీపీ కౌన్సిలర్ వెంకటసురేష్ దారుణ హత్యకు గురయ్యారు. కారును పార్క్ చేయడానికి వెళ్లగా.. గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి హత్య చేశారు.సూళ్లూరుపేట మునిసిపాలిటీ పరిధిలోని 16వ వార్డు కౌన్సిలర్ అయిన వెంకటసురేష్ తన పుట్టిన రోజు కావడంతో కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లారు. తిరిగి సాయంత్రం సూళ్లూరుపేట చేరుకున్నారు. కుటుంబ సభ్యులను బ్రాహ్మణ వీధిలోని ఇంటివద్ద దింపిన వెంకటసురేష్ కారును పార్కింగ్ చేయడానికి పొట్టి శ్రీరాములు వీధిలోని పార్కింగ్ స్థలానికి వెళ్లారు.ఈ క్రమంలో దారుణ హత్యకు గురి కావడం సంచలనంగా మారింది.దీంతో సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు దర్యాప్తు చేపట్టారు

# విష్ణువర్ధన్ రెడ్డి ప్రమాణం

కాణిపాకంఆగస్టు 10, (న్యూస్ పల్స్ తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని,ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.విష్ణువర్ధన్ రెడ్డి కాణిపాకం దేవస్థానంలో ప్రమాణం చేశారు. సత్యప్రమాణాలకు పేరు గాంచిన కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి అలయంలో ఈరోజు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.విష్ణువర్ధన్ రెడ్డి తనపై వచ్చిన ఆరోపణలు అబద్ధం అని తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని,ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదని స్వామివారి ఆలయం లో ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ముసుగు లో తాను అవినీతికి పాల్పడి కోట్లరూపాయాలు సంపాదించుకున్నానని అధికారపార్టీ నాయకుడు శివప్రసాద్ రెడ్డి తనపై చేసిన ఆరోపణలపై ఈరోజు విష్ణు వర్ధన్ రెడ్డి కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి సన్నిధిలో ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో.పాటు కోలా ఆనంద్,బీజేపీ.కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు

# కాకాణీ సవాల్

నెల్లూరు ఆగస్టు 10, (న్యూస్ పల్స్ నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో గ్రావెల్ తవ్వకాలు వైసిపి ఎమ్మెల్యే కాకాణి, మాజీ మంత్రి సోమిరెడ్డి మధ్య కాక రేపుతున్నాయి. కంటేపల్లి భూముల్లో మీడియా తో కలిసి నిజ నిర్ధారణ కోసం సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాని పర్యటన హీట్ పెంచింది.నిన్న ఆరోపణలు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు నిజ నిర్ధారణ కోసం ఎవరూ హాజరు కాలేదు. మీ మొగుళ్లను తీసుకుని రా...ఎవ్వరిని తీసుకుని వస్తావో....ఏ రోజు తీసుకుని వస్తావో చూస్తాం

# ఎంత కష్టమొచ్చినా సంక్షేమంలో రాజీలేదు



## నేతన్న నేస్తం చేనేతలకు వరం
## మూడో విడత నేతన్న నేస్తం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి

ఎమ్మిగనూరు ఆగస్టు 10, ( విభారె) పట్టణంలో కరోనా చుట్టుముట్టిన.. ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైన.. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం విషయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు రాజీ పడకుండా ముందుకు పోతున్నారని స్థానిక ఎమ్మెల్యే "ఎర్రకోట చెన్నకేశవరెడ్డి" మన ప్రియతమ నాయకులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నియోజకవర్గ సీనియర్ నాయకులు "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి" అన్నారు. మంగళవారం మూడో విడత వైస్సార్ నేతన్న నేస్తం పథకాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీ అమలు చేస్తున్న ఒకే ఒక్కడు సీఎం జగన్ అని కొనియాడారు. రాష్ట్ర ప్రజల సంక్షేమంతో పాటు మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. గ్రామ వార్డ్ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నేతన్న కష్టాలను జగన్మోహన్ రెడ్డి గారు తెలుసుకుని వారి కష్టాలను దూరం చేసేందుకు నేతన్న నేస్తం పథకం ద్వారా 24 వేల రూపాయలను అందిస్తూ అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం మొత్తం 1865 మంది లబ్ధిదారులకు రూ. 4,47,60,000/-కోట్లు, ఇందులోఎమ్మిగనూరు పట్టణంలో 1401 మంది లబ్ధిదారులకు రూ. 3,36,24,000/- కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయనున్నారు. ఇటువంటి సమయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కుర్ణీ కార్పొరేషన్ చైర్మన్ బుట్టా శారదమ్మ , మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కెయస్. రఘు గారు, వైస్ చైర్మన్ డి. నజీర్ ఆహ్మద్ , కె. దివ్యకళ గారు, మున్సిపల్ కమిషనర్ ఎం. క్రిష్ణా . టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి. మోహన్ , మైనార్టీ నాయకులు రియాజ్ ఆహ్మద్ . మాజీ మున్సిపల్ చైర్మన్ బుట్టా రంగయ్య. సోసైటి చైర్మన్ బండా నాగరాజు , కో ఆపరేటివ్ చైర్మన్ షబ్బీర్ ఆహ్మద్ , టౌన్ బ్యాంక్ చైర్మన్ యూకె. రాజశేఖర్ , కౌన్సిలర్లు, ఇన్ ఛార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, సచివాలయం సిబ్బంది, వాలెంటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉండి నీరు అందించండి
## మండలరైతులు

కౌతాళంఆగస్టు 10, ( విభారె):రైతులకు అండగా ఉండి పంట పొలాలకు నిరందించి సహకరించాలని మండల రైతు సహోదరులు తమ ఆవేదన వ్యక్తంచేశారు. మంగళవారం ఆదోని డివిజన్ ఎల్ ఎల్ సి ఈ ఈ ని కౌతాళం మండలం రైతు సోదరులు విన్నవించుకోవడం ఏమనగా బదినేహాల్ డీప్ 75 కు వేసిన లైనింగ్ రైతులు మరియు డిపార్ట్మెంట్ వారి సహకారంతో తొలగించుటకు నిర్ణయించుకున్నారని తెలిసినది ఇలాంటి కార్యక్రమాలు చేస్తే రైతుల మనోభావాలు దెబ్బతిని ప్రాంతాల వారిగా కొట్లాటలు జరుపుటకు ఆస్కారం ఇచ్చినట్లు అవుతుంది అందుకే కౌతాళం మండలం రైతు సోదరుల తరపున మేము మీకు విన్నవించుకుంటున్నామని ఇలాంటి కార్యక్రమాలు ఏవైనా చేసినట్లు అయితే మేము కూడా మా కౌతాళం డీప్ ఉన్న లైను కూడా తొలగించాల్సి వస్తుందని కౌతాళం మండలం రైతు సహోదరులు విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల రైతు సహోదరులు పాల్గొన్నారు.



## జిల్లా యస్ పీ స్పందనకు అభినందనీయం
### ఏపీ యస్ సీ యస్ టీ లాయర్ల ఫోరం

నంద్యాల ఆగస్టు 10, ( విభారె) .నంద్యాలలో చెన్నకేశవులు ఈవి 5 స్థానిక యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్ దారుణ హత్యను ఏపి యస్ సీ యస్ టీ లాయర్స్ ఫోరం నిస్సందేహంగా ఖండించింది. ఫోరం ప్రెసిడెంట్ వై.జయరాజు సీనియర్ అడ్వకేట్ కర్నూల్ ఉ ఏపీ హైకోర్టు, ఎం సుబ్బయ్య ప్రెసిడెంట్ కర్నూల్ బార్ అసోసియేషన్ మరియు ఫోరం నాయకులు ఎన్. బాబురావు, కె. శ్రీనివాసులు, వైసి పుల్లయ్య మరియు ఎం. లింగస్వామి ఈ దారుణ హత్యను ఖండిస్తూ పత్రికా ప్రకటన మంగళవారం విడుదల చేశారు. మట్కా నడుపుతున్న మరియు అక్రమంగా గుట్కాలో అక్రమ వ్యాపారం చేస్తున్న పోలీసు వ్యక్తి వెంకటయ్య సుబ్బయ్య యొక్క చట్టవిరుద్ధ కార్యకలాపాలను బహిర్గతం చేయడం ద్వారా అతను జర్నలిస్ట్గా తన బాధ్యతను నిర్వర్తించినందున. మరణించిన జర్నలిస్ట్ చెన్న కేశవులు హత్య చేయబడ్డారని వారు విచారం వ్యక్తం చేశారు. కర్నూలు పోలీసు సూపరింటెండెంట్ వేగంగా స్పందించడం, మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం మరియు ఐపిసి యొక్క ఇతర సంబంధిత నిబంధనల కింద కేసు నమోదు చేయడం ద్వారా తీసుకున్న చర్యపై వై.జయరాజు సంతోషం వ్యక్తం చేశారు. వెంకట సుబ్బయ్య మరియు అతని సహచరులను వెంటనే అరెస్టు చేయాలని మరియు ప్రధాన నిందితు వెంకట సుబ్బయ్య పోలీసు ఉద్యోగం నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్కు రూ .1000000/- తక్షణ ఆర్థిక ఉపశమనం మంజూరు చేయడం ద్వారా మరణించిన కుటుంబ సభ్యులను రక్షించడానికి మరియు మరణించిన చెన్నకేశవులు వితంతువుకు ఉద్యోగం కల్పించాలని వై.జయరాజు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

గోనెగండ్ల:ఆగస్టు 10, ( విభారె)ఉపాధ్యాయ ఉద్యమ రథసారథి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(ఏపీ యుటిఎఫ్) 48వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గోనెగండ్ల మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమంలో ముందుగా యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎమ్.శంకర్ నాయక్,రామ్మోహన్ రావు, తాజుద్దీన్,రాఘవేంద్ర గార్లు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పతాకాన్ని ఆవిష్కరించారు... తదనంతరం యుటిఎఫ్ నాయకులు జిక్రియా,చంద్రపాల్,బాబు గార్లు మాట్లాడుతూ 1974 ఆగస్టు 10న రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమంలో చరిత్రాత్మకమైన రోజు. అవకాశవాద రాజకీయాలు రెండు ప్రాంతాల తెలుగు ప్రజల మధ్యే ఏకత్వం సాధించాలనే విశాల భావానికి తూట్లు పొడిచాయి.ఉపాధ్యాయ ఉద్యమంపై దీని ప్రభావం తీవ్రంగా పడింది.పరిస్థితులు గమనించిన అభ్యుదయభావాలు గల కార్యకర్తలు యుటిఎఫ్ ను స్థాపించి అన్ని ప్రాంతాలు, అన్ని మేనేజిమెంట్లు,అన్ని కేడర్ల ఉపాధ్యాయులను ఏకత్రాటిమీదకు తెచ్చేందుకు కృషి చేశారు. సంఘం నడపడం సామాన్యమైన విషయం కాదు. నేడున్న సౌకర్యాలు ఆనాడులేవు. ఉద్యమంకోసం ఉద్యోగాలు వదులుకుని, జీవితాలు త్యాగం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఆనాటి నాయకులు అప్పారి వెంకటస్వామి,దాచూరి రామిరెడ్డి వారి పెన్షన్ సైతం సంఘానికి జమచేసి,సంఘం ఇచ్చిన అలవెన్స్ తో జీవించిన ఆదర్శ మూర్తులు. చెన్నుపాటి లక్ష్మయ్య ఆశయాలతో సంఘాన్ని ముందుకు నడిపించారు. సమస్యలపై పోరాటాలు-విజయాలు యుటియఫ్ ఏర్పడిన తర్వాత సమస్యలపై స్వతంత్రంగా ఉద్యమాలు చేయడంతోపాటు ఐక్య ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించాం.1982లో ఒక్కరోజు సమ్మెతో రీగ్రూపింగ్ స్కేలు సాధించాం.అనంతరం రీగ్రూపింగ్ స్కేలుపై ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్ సాధించుకోవడం,ఉపాధ్యాయుల వేతనాలు పెరుగుదలలో అనూహ్యమైన మార్పులు వచ్చాయి. పండితులకు అప్ గ్రె డేషన్ 330 జిఓ,ఎయిడెడ్ టీచర్లకు డైరెక్ట్ పేమెంట్ సాధించుకున్నాం.మున్సిపల్ టీచర్లకు కమిషనర్ జీతాలు చెల్లించే నాటి నుండి 010 జీతాలు సాధించుకున్నాం. ఐటిడిఏ టీచర్ల, సిఆర్టిల సమస్యలు పరిష్కారానికి కృషి చేశాం. రూ. 398/-లు వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్లను రెగ్యులర్ చేయించుకున్నాం. గ్రేడ్-2 పండితులు, పిఇటిలను సెకండరీ గ్రేడ్ పోస్టుల్లోకి మార్పించడం, తర్వాత ఖాళీలు వచ్చినప్పుడు మొత్తం సర్వీస్తో వారి కేడర్కి బదిలీ చేయడం, రాజకీయ నాయకుల దయదాక్షిణ్యాలతో ఉపాధ్యాయ బదిలీలు జరుగుతున్న కాలంలో ఉపాధ్యాయులకు బదిలీల కౌన్సిలింగ్ సాధించుకున్నాం. అప్రెంటీస్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించుకోవడంతోపాటు అప్రెంటీస్ విధానమే రద్దు అయ్యేవరకు పోరాటం సాగించాం. స్పెషల్ విద్యా వాలంటీర్లను రెగ్యులర్ చేయడం, పెన్షన్ సౌకర్యం కల్పించడంలో ప్రధాన పాత్ర పోషించాం.సిపియస్ రద్దు విషయం రాజకియ ఎజెండాగా మార్చగలిగాం. ఉద్యమపరంగా విస్తరించాం. నవ్యాంధ్ర ప్రదేశ్లో లక్షపైగా సభ్యత్వంతో, 5గురు ఎమ్మెల్సీలను గెలిపించు కుని, ఫ్యాప్టో, జెఏసి ఐక్య ఉద్యమాల్లో ప్రధాన భూమిక పోషించాం.నేటి పరిస్థితులు - పరిణామాలు నయా ఉదారవాద విధానాలు, సరళీకరణ ఆర్థిక విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత పాలకుల విధానాలు మారాయి. విద్యారంగంలో అనేక మార్పులు వచ్చాయి. పోరాడి సాధించుకున్న సౌకర్యాలు ఒక్కొక్కటి రద్దు చేస్తున్నారు. అందులో భాగంగా పాత పెన్షన్ పోయి సిపిఎస్ వచ్చింది. విద్యారంగంలో చేసిన ప్రయోగాల వల్ల ప్రాథమిక విద్య బలహీన పడి, ప్రజల విశ్వాసం కోల్పోయింది. విద్య మార్కెట్లో సరుకుగా మారింది. విద్యా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చెందింది. ప్రభుత్వాలు తమ బాధ్యత నుండి తప్పుకుని డబ్బులు ఇస్తాం ఎక్కడైనా చదివించు కోండి అనే విధానంలోకి వచ్చాయి. తాజాగా కేంద్రం ప్రతిపాదించిన 'నూతన విద్యా విధానం-2019' ముసాయిదాలో విద్యను కేంద్రీ కరించే ప్రమాదాలు కనబడుతున్నాయి. కార్పొరేటీకరణతో విద్యారంగంలో మార్పులు తెస్తున్నారు. రాష్ట్రాల హక్కులు ఒక్కొక్కటి కోల్పోతున్నాయి. కార్మిక చట్టాలను రద్దుచేసి ఉద్యోగుల ప్రజాస్వామిక హక్కులు తొలగిస్తున్నారు. వేతన సవరణ కమిటీలు అవసరం లేదని ప్రతి పాదనలు వస్తున్నాయి. రైల్వేలో పని ఆధారంగా 57 సం॥ల వయస్సు లేదా 30 సం.ల సర్వీస్ కి రిటైర్మెంట్ ఇవ్వాలని చర్చిస్తున్నారు. ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా ప్రకటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉద్యమాలు మరింత సంఘటితం కావాలి. ప్రజా స్వామిక హక్కులు కాపాడుకోవాలి. దీనికి భిన్నంగా సమస్యకో సంఘం పెట్టే పరిస్థితి నేడు వచ్చింది. ఉపాధ్యాయులు ఎన్ని ముక్కలుగా, వర్గాలుగా చీలిపోతే ప్రభుత్వాలకు అంత మేలు అనేది గమనించాలి. సమస్యలకు మూలమైన పాలకులను ప్రశ్నించడం మానేసి ఉపాధ్యా యులకు రక్షణగా వున్న సంఘాలను విమర్శించుకునే దాకా వచ్చాము. పాలకులు అనుకున్నవి అమలు చేసుకుంటూ పోతున్నారు. కార్పొరేట్ లకు అనుకూల చట్టాలు తెస్తున్నారు. విద్యా వ్యవస్థను బలహీనపరిచిన ప్రభుత్వమే మన పాఠశాలల్లో ప్రమాణాలు తగ్గిపోతున్నాయని, దీనికి కారణం ఉపాధ్యాయులే అని ప్రచారం చేస్తున్నారు. నేడు ఉపాధ్యాయ ఉద్యమం ముందు అనేక సవాళ్ళు వున్నాయి. సమాజాభివృద్ధి, విద్యాభివృద్ధితో ముడిపడి ఉంది. అలాంటి విద్యను కార్పొరేటీ కరణ చేస్తున్నారు. ఉపాధ్యాయుల సౌకర్యాలు రద్దు చేస్తున్నారు. ఉద్యమాలను నిర్వీర్యం చేస్తున్నారు. యుటియఫ్ ఏర్పడిన నాటికి నేటికి పరిస్థితి భిన్నంగా ఉంది

## గర్భవతులకు వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ

ఎమ్మిగనూరు ఆగస్టు 10, ( విభారె)పట్టణంలోని మునెప్ప నగర్ కాలనీ నందు అంగన్వాడి సెంటర్ 14 నందు మెడికల్ ఆఫీసర్ గోవిందమ్మ, టీచర్ శారదమ్మ, 19 వ సచివాలయ పరిధిలోని వార్డ్ మహిళ పోలీస్ ఈరమ్మ, సచివాలయ ఆరోగ్య కార్యకర్తశాంతి ఆధ్వర్యంలో గర్భిణులకు,బాలింతలకు కరోన వాక్షన్ పై అవగాహన కల్పించారు. పెరుగుతున్న కేసులో దృష్ట్యా ఒకరు కరోణ వ్యాక్సిన్ చేసుకోవాలని తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడం తోనే గర్భవతులు ఆరోగ్యం గా ఉండి, బిడ్డ ఎదుగుదల , ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ప్రతి నెల అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్త జయలక్ష్మి,ఆయా పద్మ, గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.



# ప్రాజెక్ట్ కే తదుపరి షెడ్యూల్ ఎప్పుడు?




ప్రభాస్ హీరోగా మహానటి దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ప్రాజెక్ట్ కే సినిమా షూటింగ్ ఇటీవలే ప్రారంభం అయ్యింది. అమితాబచ్చన్ పై వారం షెడ్యూల్ ను యూనిట్ సభ్యులు ఇప్పటికే పూర్తి చేసిన విషయం తెల్సిందే. ఈ చిత్రం తదుపరి షెడ్యూల్ ఎప్పుడు ఉంటుంది అనేది గత కొన్ని రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. మొదటి షెడ్యూల్ లో కేవలం అమితాబ్ పై మాత్రమే సన్నివేశాలను చిత్రీకరించారు. ఆ షెడ్యూల్ లో ప్రభాస్ పై సన్నివేశాలను చిత్రీకరించింది లేదు. ప్రస్తుతం సలార్ సినిమా చిత్రీకరణ లో ప్రభాస్ పాల్గొంటున్నాడు. ఆ తర్వాత ఆదిపురుష్ సినిమా షూటింగ్ కు జాయిన్ అవ్వబోతున్నట్లుగా తెలుస్తోంది. ఆ తర్వాత ప్రాజెక్ట్ కే సినిమా షూటింగ్ లో జాయిన్ అవ్వబోతున్నట్లుగా సమాచారం అందుతోంది.చిత్ర యూనిట్ సభ్యుల నుండి అందుతున్న సమాచారం ప్రకారం సెప్టెంబర్ వరకు సలార్ మరియు ఆదిపురుష్ ల షూటింగ్ ల్లో పాల్గొనే ప్రభాస్ ఆ తర్వాత నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందబోతున్న ప్రాజెక్ట్ కే కు డేట్లు ఇవ్వబోతున్నాడు. అక్టోబర్ నుండి ప్రాజెక్ట్ కే షూటింగ్ లో ప్రభాస్ తో పాటు అమితాబచ్చన్ కూడా పాల్గొనబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం అక్టోబర్ నెల మొత్తం కూడా ప్రభాస్.. అమితాబచ్చన్ మరియు దీపికల కాంబోలో సన్నివేశాలు ఉంటాయట. ముఖ్యంగా అమితాబచ్చన్ డేట్లు తక్కువగా ఉన్నాయి కనుక ఆయన పై సన్నివేశాలను ముగించాలనే ఉద్దేశ్యంతో అక్టోబర్ మొత్తంను ఆయన సన్నివేశాల కోసం కేటాయించారని సమాచారం అందుతోంది.శ్వినీదత్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమా పాన్ ఇండియా కాకుండా అంతకు మించి అన్నట్లుగా విడుదల కాబోతుందని అంటున్నారు. ఆదిత్య 369 మరియు జగదేక వీరుడు అతిలోక సుందరి సినిమాల మిక్స్ గా ఈ సినిమా ఉంటుందని అంటున్నారు. దేవలోకం నుండి టైమ్ ట్రావెల్ చేసిన సమయంలో హీరోయిన్ హీరోకు తారస పడుతుందని.. తద్వారా హీరో కు లభించిన స్పెషల్ పవర్స్ ఏంటీ అనే విషయాన్ని అద్భుతంగా చిత్ర యూనిట్ సభ్యులు చూపించబోతున్నారు అంటూ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. కథ ఏమో కాని ఎంతో మంది ఎన్నో రకాలుగా ఊహించేసుకుంటున్నారు. ప్రతి ఊహ కూడా చాలా అద్భుతంగానే ఉంది. ప్రభాస్ ను గ్లోబల్ స్టార్ గా నిలిపే సినిమా అవ్వబోతుంది అంటూ ప్రాజెక్ట్ కే పై ఆయన అభిమానులు చాలా నమ్మకం పెట్టుకుని ఉన్నారు. అద్భుతమైన కథ మరియు కథనాన్ని ఈ సినిమాకు నాగ్ అశ్విన్ రాసుకున్నాడు.ఎన్నో అద్భుత సినిమాలను ఆవిష్కరించిన సింగీతం వారు ఈ సినిమాకు మెంటర్ గా వ్యవహరించబోతున్నారు. అన్ని విషయాల్లో కూడా ఆయన ఆలోచనలు ఈ సినిమాలో ఉన్నాయి. కథ నుండి మొదలుకుని స్క్రీన్ ప్లే మరియు దర్శకత్వం అన్ని విషయాల్లో కూడా ఆయన సలహాలు సూచనలు సమయంలోనే అద్భుతాలను ఆవిష్కరించిన ఆయన ఈ సినిమాకు ఖచ్చితంగా ది బెస్ట్ మెంటర్ గా నిలుస్తాడని అనిపిస్తుంది. వచ్చే ఏడాదిలో ఈ సినిమా విడుదల అయ్యేనా అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. వచ్చే ఏడాదిలో సలార్ తో పాటు ఆదిపురుష్ కూడా ఉంటుంది. కనుక 2023 వరకు ఈ సినిమా కోసం వెయిట్ చేయాల్సి రావచ్చు అంటూ అభిమానులు కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సినిమా ఎప్పుడు వచ్చినా కూడా ఇదో అద్భుతంగా నిలవడం ఖాయం అంటూ అభిమానులు ఇప్పటి నుండే ఎదురు చూపులు మొదలు పెట్టారు.




# పవన్ బర్త్ డే నాడు ఫ్యాన్స్ కి స్పెషల్ ట్రీట్ అదేనా..?

'వకీల్ సాబ్' తో సినిమాల్లోకి గ్రాండ్ రీ ఎంట్రీ ఇచ్చిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. అర డజను ప్రాజెక్ట్స్ లైన్ లో పెట్టాడు. వాటిలో 'అయ్యప్పనుమ్ కొశీయుమ్' రీమేక్ మూవీ ఒకటి. రానా దగ్గుబాటి తో కలిసి పవన్ నటిస్తున్న ఈ మల్టీస్టారర్ చిత్రానికి సాగర్ కె. చంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్ ప్లే - డైలాగ్స్ అందిస్తున్నారు.ఇంకా టైటిల్ ఖరారు చేయని చిత్రాన్ని 2022 సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రంలో భీమ్లా నాయక్ అనే పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో పవన్ కళ్యాణ్ నటిస్తున్నట్లు మేకింగ్ వీడియో ద్వారా



మేకర్స్ వెల్లడించారు. ఈ క్రమంలో 'ఏకే' రీమేక్ కు సంబంధించిన తదుపరి అప్డేట్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నేపథ్యంలో సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఏదైనా అప్డేట్ రిలీజ్ చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. చఖూఖఐఖీజీనిజీ చిత్రం నుంచి ఫస్ట్ సాంగ్ ని రిలీజ్ చేయబోతున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే అనౌన్స్ చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ ఎస్ థమన్ ఇప్పటికే ఈ పాట రికార్డింగ్ కూడా పూర్తి చేసినట్లు సమాచారం. దీంతో పవన్ బర్త్ డే గిఫ్ట్ గా ఈ సాంగ్ ని విడుదల చేస్తారేమో అనుకుంటున్నారు.అంతకంటే ముందే ఈ సాంగ్ ని వదిలి సెప్టెంబర్ 2న టైటిల్ అనౌన్సమెంట్ తో పాటుగా టీజర్ కూడా రిలీజ్ చేసే అవకాశం ఉందని మరికొందరు ఫ్యాన్స్ అంటున్నారు. మరి త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి. ప్రస్తుతం 'పవన్ - రానా' మూవీ షూటింగ్ హైదరాబాద్ లో ప్రత్యేకంగా వేసిన సెట్స్ లో జరుగుతోంది. ప్రధాన తారాగణం పాల్గొనే కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేస్తున్నారు.కాగా మలయాళ 'అయ్యప్పనుమ్ కొశీయుమ్' సినిమా ఇద్దరు వ్యక్తుల జీవితాల్లో అహం ఆత్మగౌరవం వల్ల ఎలాంటి ఘర్షణలు చోటుచేసున్నాయనే కథాంశంతో రూపొందింది. తెలుగులో మూల కథను మార్చకుండా పవన్ కళ్యాణ్ ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకొని ఫ్లాష్ బ్యాక్ ని జత చేసినట్లు తెలుస్తోంది. ఇందులో పవన్ సరసన నిత్యామీనన్ హీరోయిన్ గా నటిస్తుండగా.. రానా భార్యగా ఐశ్వర్య రాజేష్ నటిస్తున్నారు.రవి కె.చంద్రన్ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్ గా.. నవీన్ నూలి ఎడిటర్ గా వర్క్ చేస్తున్నారు. పీడీవీ ప్రసాద్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం.12 గా ఈ సినిమా రూపొందుతోంది. ఖూఖఐఖీజీనిజీ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# మ్యాచ్ మధ్యలో ఆసక్తికర సన్నివేశం.. తప్పక చూడాల్సిందే




కశ్మీర్: ప్రపంచంలో తండ్రీ.. కూతురి అనుబంధం ఎప్పుడు ప్రత్యేకమే. అమ్మకు కొడుకు మీద ప్రేమ ఉంటే.. నాన్నకు కూతురు మీద ప్రేమ ఉంటుంది. ఇప్పుడు ఈ ఎందుకు అని మీకు డౌట్ వచ్చి ఉంటుంది. అక్కడికే వస్తున్నాం. క్రికెట్కు జెంటిల్మెన్ గేమ్ అని పేరు ఉంది. ఆటలో ఎన్నోసార్లు ఆసక్తికర సన్నివేశాలు చూసుంటాం. ఉదాహరణకు ఆటగాళ్ల మధ్య గొడవలు.. ఫీల్డింగ్ విన్యాసాలు.. క్యాచ్లు.. రనౌట్లు.. భారీ సిక్స్లు ఇలా చెప్పుకుంటే పోతే చాలానే ఉన్నాయి. తాజాగా అలాంటి ఘటనే మ్యాచ్ మధ్యలో చోటుచేసుకుంది.దక్షిణ కశ్మీర్లో జరుగుతున్న క్లబ్ క్రికెట్లో మ్యాచ్లో ఫీల్డర్కు దాహం వేసింది. సాధారణంగా డ్రింక్స్ అందించడానికి బాయ్స్ ఉంటారు. కానీ ఇక్కడ మాత్రం తన తండ్రికి దాహం వేయడంతో అతని కూతురు స్వయంగా గ్రౌండ్లోకి వచ్చి వాటర్ అందించింది. దీనిలో ప్రత్యేకంగా చెప్పడానికి ఏమీ లేకపోయినప్పటికి ఫోటో మాత్రం వైరల్ అయింది. వీలైతే మీరు ఒక లుక్కేయండి. కాగా సదరు తండ్రి మట్టన్ స్పోర్ట్స్క్లబ్కు ఆడుతున్నట్లు అతను వేసుకున్న జెర్సీ ఆధారంగా తెలిసింది. ఇటీవలే కశ్మీర్ ప్రీమియర్ లీగ్పై వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ హర్షలే గిబ్స్కు బీసీసీఐ నుంచి బెదిరింపులు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. అయితే బీసీసీఐ మాత్రం దీనిని ఖండించింది. అయితే పాక్ మాజీ క్రికెటర్లు మాత్రం బీసీసీఐ అనవసర రాద్ధాంతం చేస్తుందని విషం కక్కారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**